Regd. No. H 18. విడిప్రతి 30 పైసలు శుక్రవారం 2-3-73

"శోధన్"
వుడ్ ప్రైమర్
క్రొత్తకొయ్యకు కవచంలాంటిది
మొదటిపూత పూయుటకు ప్రత్యేకంగా తయారుచేయబడిన రంగు
ఎండవానలనుండి కొయ్యను కాపాడును. తయారుచేయువారు:
శోధన్ పెయింట్సు,
శోధన్ నగర్ - నెల్లూరు-3
ఫోన్ నెం. 506.

జమీన్ రైతు
స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శీరామమూర్తి సంచిక 8

"ఆల్‌విటాల్"
నరముల పటుత్వము, రక్తపుష్టి, వీర్యశక్తి కలిగించు నూతన టానిక్కు
220 మి. లీ. రూ. 5-90 లు
450 మి. లీ. రూ. 10-90 లు
అన్ని మందులషాపులలోను దొరకును.
కోరినవారికి లేబలాకు ఉచితం
వి. యస్. ఫార్మా,
రాయాజీవీధి - నెల్లూరు.

ఆంధ్ర పరిష్కారంపై ఒరిస్సా ప్రభావం?

ప్రధాని ఇందిరాగాంధీకి, ఆమె రాజకీయ ఎత్తుగడలకు రెండవ దెబ్బ తగిలింది. రెండూ చిన్న దెబ్బలుగా గూడకోయ్ అనే చెప్పాలి.

అది దయనాయులో, లేక బలహీన వర్గాలవారినో, లేక పాతకపోయిన పాతకంగ్రెసు కొత్తలను పాలెచ్చాలనో సద్దేశ్యంతో, తనకు లభించిన గుడ్డి మెజారిటీ ఆధారంగా, ప్రతిరాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా తన అర్థులను 'నామినేట్' చేసింది. పార్టీలో వారి ప్రతిష్ఠ ఏమిటి అనికాని, వారికి మెజారిటీ వున్నదా లేదా అనికాని ఆమె ఆలోచించలేదు; కళ్ళు మూసుకొని ఆమోదించారు; శాసనసభ పార్టీలు నోరుమూసుకొని ఆమె ఆదేశాన్ని శిరసావహించాయి — ఆ సమయంలో. వరకు, అవకాశం చిక్కేవరకు ఎదురు దెబ్బకు సిద్ధమైనారు. ఇందిరాగాంధీ తన్ప



శ్రీమతి శతపతి
పడిపోయిన రెండవపిట్ట!

విధానానికి మొదటిదెబ్బ ఆంధ్రలో తగిలింది; రెండవది ఇప్పుడు ఒరిస్సాలో సంభవించింది. ఈ రెండింటితోనే ఆఘాతంగాను కొట్టా లేదు - గుజరాత్, మైసూరు వగైరా రంగాలు కూడా తయారైనట్లున్నాయి.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందిని శతపతి పదభ్రష్టురాలైంది. రాజీనామా యిచ్చి వైదొలగినా, మెజారిటీ కోల్పోయి వైదొలగడం కాబట్టి, ఇది పదభ్రష్టతమే అవుతుంది. ఆమె ముఖ్యమంత్రి, మరో మంత్రితో సహా 25 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు బోర్డు తిప్పారు; బిజూపట్నాయక్ ఏర్పాటుచేసిన ప్రగతి పార్టీలో చేరారు. ఈ మార్పువల్ల 140 సంఖ్యగల ఒరిస్సా

—తరువాయి 5 వ పేజీలో

గవర్నరుగా శ్రీ మానెక్‌షా?

ఆంధ్రప్రదేశ్‌లో ప్రెసిడెంటు పరిపాలన ఎంతకాలం కొనసాగుతుంది? దీనికి సమాధానం చెప్పలేరాదు, బహుశా కేంద్ర నాయకులు కూడా ఇదమిత్థంగా చెప్పలేరేమో!

రాష్ట్ర భవిష్యత్ స్వరూపం విషయం తేలేదాకా రాష్ట్రపతి పాలన సాగితీరే అవకాశంలేదు. రాష్ట్ర భవిష్యత్తు సంబంధించి ఇప్పుడిప్పుడే చర్చలు ప్రారంభమవుతున్నాయి. ఇవి ఎంతకాలం కొనసాగుతాయో, ఏ పరిణామాన్ని పొందుతాయో వూహించలేము. కాని తెలిసినవారు పరిష్కారం జరగడానికి కొంత దీర్ఘకాలమే పట్టవచ్చునని చెప్తున్నారు. రాష్ట్రాన్ని విభజించాలి అనే నిర్ణయం చేసినా, అది జరగడానికికూడా ఈ సంవత్సరాంతంవరకు పట్టవచ్చునని రాజకీయజ్ఞుల వూహ. అందువల్ల మనకు కనీసం ఎనిమిది తొమ్మిది మాసాలు ప్రెసిడెంటు పరిపాలన తప్పదన్నమాట!

ప్రెసిడెంటు పాలనంటే గవర్నరు పాలనే. ప్రస్తుతం గవర్నరుగావున్న శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ పదవీకాలపరిమితి ఏప్రెల్ 11 తేదీతో ముగుస్తుంది. వృద్ధాప్యం, అనారోగ్యం-అందువల్ల ఆయనకు పొడిగింపు వుండదు. అసలు రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టినప్పుడే, గవర్నరు మార్పు వుంటుందేమోనని వూహించారు. శ్రీ దేశాయ్ ఏప్రెల్‌లో పదవీ విరమణ చేయవలసివున్నందున, మూడు మాసాలకు మార్పు వుచితం కాదని వున్నట్లుంది. కేంద్రంలోని సలహాదారుగా నియమించవలసినందువల్ల, గవర్నరు మార్పులోటు లేకుండాపోయింది.

శ్రీ దేశాయ్ స్థానంలో మాజీ సైన్యాధి

—తరువాయి 5 వ పేజీలో

గ్రామ్సు: TIP TOP ఫోన్ నెం. 1139

5-3-73 తేదీ సోమవారం

షోరూం ప్రారంభోత్సవము

ఉత్తమమైన ప్రయాణావసర వస్తువులు, ఫాన్సీసామానులు తయారుచేయు

టిప్‌టాప్ కంపెనీ
ఇప్పుడు నెల్లూరుకు వస్తున్నది.

టిప్‌టాప్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్
19/55, చిన్నబజారు, నెల్లూరు
హెడ్‌ఆఫీసు: మదరాసు ఫోన్: 34607

బ్రాంచీలు:	బెంగుళూరు:	కాలికట్	తిర్చినాపల్లి
ఫోన్‌నెం:	28621.	7012	7854

Grams: TIP TOP Phone: No: 1139

MONDAY Date 5-3-73

GALA OPENING SHOW ROOM

Creators of Top class Travel requisiters and Fancy Articles

NOW COMES TO NELLORE
AT
19/55, Chinna bazzar.

TIP-TOP Plastic Industries

Head Office Madras Phone: 34607.

Branches:	Banglore,	Calicut,	Trichy.
Phone:	28621	7012	7854.

Statement about ownership and other particulars about Newspaper

THE ZAMIN RYOT

(Telugu Weekly)

NELLORE [A. P.]

[Form IV]

[See Rule 8]

1. Place of Publication: 170, Thipparajuvari St. Nellore [A. P.].
2. Periodicity of Publication: Weekly [Every Friday]
3. Printer's Name, Nationality & Address; N. Sree Ramamurthy Indian, 170, Thipparajuvari St. Nellore. [A. P]
4. Publisher's Name, Nationality & Address: N. Sree Ramamurthy, Indian, 170, Thipparajuvari St. Nellore. [A. P.]
5. Editor's Name, Nationality & Address: N. Sree Ramamurthy, Indian, 170, Thipparajuvari St., Nellore. [A. P.]
6. Names and Addresses of individuals who own the Newspaper: Zamin Ryot [Trust] Consisting of five members.

1. Sri Marupuru Pitchi Reddy President, Zamin Ryot Blgs, Nellore.
2. Sri Thoopili Parthasarathy, Secretary, Zamin Ryot Blgs. Nellore.

MEMBERS

3. Sri N. Sree Ramamurthy, Zamin Ryot Blgs, Nellore.
4. Sri P. V. Ramana Reddy, Advocate, Kasturidevi Nagar, Nellore
5. Sri Yeddula Venkata Reddy Kundam P.O. Naidupet SO Nellore Dist.

I, N. Sree Ramamurthy, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

—N. Sree Ramamurthy, PUBLISHER.

మద్రాసులో

నెల్లూరు

★

నెల్లూరు భోజనం,
నెల్లూరు పరిచయం,
నెల్లూరి మర్యాద,
అంతా నెల్లూరే!

★

మీ సుఖానికి
ఇక్కడే దిగండి

హోటల్ నవయుగ

బోర్డింగ్ & లాడ్జింగ్

1 బిషప్ అవెన్యూ రోడ్డు

మైలాపూరు - మద్రాసు-4.

టెలిఫోన్: 76164.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 16-00
6 మాసములకు	రు. 9-00
విడిప్రతి	రు. 00-30

★★ జమీన్‌రైతు ★★

శ్రీ పరీధావి మాఘ బహుళ త్రయోదశి శుక్రవారం 2-3-73

కేంద్రం బడ్జెటు

1973-74 బడ్జెటును ఆర్థికమంత్రి శ్రీ చవాన్ 28 తేది పార్లమెంటులో ప్రవేశ పెట్టారు. దిగ్భ్రమలు, ఉలికిపాటులు, వ్యతిరేకతలు, విమర్శలు అంతగాలేని బడ్జెట్ ఇది. అతివాదులు అసంతృప్తి చెందకుండా, సంపన్నులు ఆర్తనాదాలు చేయకుండా, సామాన్యులు లబోదిబో మనకుండా దిక్కుతోచకుండా తనవంతు బాధ్యతగా నిర్వర్తించి బయట పడ్డాడు శ్రీ చవాన్. పొగలేదు, దగ్గు లేదు-సమశీతోష్ణంగా వున్నట్లుండే బడ్జెటుమీద వెలువడిన తక్షణాభిప్రాయాలు గమనిస్తే!

అరుంధతిని చూడబోతే అన్ని వెండలు అన్నీ కనపడినట్లు; బడ్జెట్ అంటే ప్రజలకు కనపడేది పన్నురూపంలో తలనెత్తిన పడగలే యేదురవే! ఈ బడ్జెటులో 292 కోట్ల రూపాయలమేరకు పన్నులు విధింపబడుతున్నాయి; అయినా ఇంకా 85 కోట్ల లోటు వుంటుందట. సంవత్సరాంతానికి ఈ లోటు ఇంకెంతకైనా పెరగవచ్చు! లోటు పెరగడమంటే ఏదోఒక రూపంలో ప్రజలమీద బండ పడడమేనన్నమాట!

పెట్టుబడిదార్లమీద పన్నులు పెంచివుంటే వాళ్ళ ఉపాధికెవ్వడో చవాన్‌ను ఢిల్లీ చెండాడి వుండరు; అటువంటి అలజడి ఆ వర్గం నుండి అంతగా వినబడలేదు. సామాన్య ప్రజల నిత్యజీవితావసరాల మీద దాడిజరిగివుంటే, అతివాదమిత్రులు ఆగంచేసివుండరు; అటువంటి రచ్చా కనపడదు. కాని పన్నులనేవి దేనిమీద విధించబడినా, ఎవరిమీద వేసినా, ఆఖరుకు అవి సామాన్యులకు తగలకుండాపోవు. అదీకాక, ఒకసారి విధించబడేపన్ను, పెంచబడేపన్ను శాశ్వతమై పోతున్నది. పన్నులవల్ల పెరిగిపోయే ధరలు ఎక్కడ ఆగుతవో, ఆఖరుకు ఏమిస్తవో చెప్పలేము. చాలని ఆదాయాలు, అందనిధరలు, దుర్భరజీవితాలు బహుశా స్వాతంత్ర్యం ప్రసాదించిన దివ్యవరాలేమోననుకోవలసి వస్తుంది

గత సంవత్సరం కిరసనాయిలు మీద పన్ను పెంచారు; రసాయనిక ఎరువుల, ఎలక్ట్రిక్ పంపుసెట్లమీద సుంకాలు అధికం చేశారు. ఈ సంవత్సరం అటువంటివి లేనందుకు సంతోషమేకాని అవి శాశ్వతంగా పెరిగేవుండడం ప్రజలకు బరువేగదా! ఒకవస్తువుమీద పన్నులవల్లనే ధర పెరగడంలేదు; అధికలాభాపేక్ష, కొరతవంటి కారణాలవల్లకూడా అక్రమంగా పెరిగిపోతున్నాయి. ఇటు ప్రభుత్వమూ, అటువ్యాపారి అద్దరూకలసి వినియోగదారును రెండుచెంపలా వాయిస్తున్నారు. ఆదాయాన్ని దాచిపెట్టటానికి, పన్నులు ఎగవేయటానికి ధనికుడికున్న అవకాశాలు సామాన్యుడికిలేవు. ప్రభుత్వాన్ని తారుమారుచేసైనా ధనికుడు తన శ్రేయస్సు కాపాడుకో గలుగుతాడుకాని తాను తెచ్చుకున్న ప్రభుత్వంకూడా సామాన్యునికి సహాయం చేయదు. ఈపరిస్థితినుండి విముక్తి ఎప్పుడు? అసలు విముక్తి అనేది వుంటుందో లేదో!

ఈసారి బడ్జెటులో పన్నులకు గురయ్యే ముఖ్యవస్తువులు - సిగరెట్లు, పొగాకు, పెట్రోలు, మోటారు విడిభాగాలు, నెస్‌కెఫే - ఇన్‌స్టెంటు కాఫీ, ఎలక్ట్రిక్ పరికరాలు, స్టెయిన్‌లెస్‌స్టీలు, గుడ్డలు, నూలు వగైరాలమీద సుంకాలు పెంచబడినవి. ఇవిగాక రెఫ్రిజిరేటర్లు, ఎయిర్‌కండిషనర్లు మీదకూడా సుంకం ఎక్కువ చేయబడింది. ఇవి సామాన్య ప్రజలకు సంబంధించిన వస్తువులు కాదు కాబట్టి సమర్థనీయమేనని ఒక అభిప్రాయం. ఇది సరైన అభిప్రాయంకాదు. పేదవాడు కూడా ఇప్పుడు సిగరెట్‌కు అలవాటు పడ్డాడు; పొగాకు సరే నిత్యావసరవస్తువే. పన్నులు పెంచదలచిన ప్రతి ఆర్థిక మంత్రికి ప్రియతమమైనవస్తువుసిగరెట్. అంత విశ్వాసపాత్రంగా ఆదాయాన్నిచ్చే వస్తువు మరొకటిలేదని వారిఅభిప్రాయం. అది బహుజనోపయోగమైంది కాబట్టి ఎక్కువగా ఆదాయాన్నిస్తుంది. అటువంటి వస్తువుసామాన్య ప్రజలకు సంబంధించదని ఎట్లా అంటారు? పెట్రోలు సామాన్యుడికి సంబంధించనిదనేదిగనుక అంటే, కాని సామాన్యుడు కారు యజమాని కాలేక పోవచ్చుగాక, కారు వినియోగదారు కాకుండా పోవడంలేదు. మరీముఖ్యంగా మధ్యతరగతివారు టాక్సీల వుపయోగానికి అలవాటుపడిరి. అదీగాక, కారు అనేది ఈ రోజుల్లో విలాసవస్తువుకాదు; కొందరికి అది అవసరవస్తువు. కలిగినవారికేకాదు, ఇతరులకుకూడా దాని అవసరం ఏర్పడుతుంది. మోయలేని భారంతో కారును నిర్వహించుకునేవారు తక్కువేమీకాదు. అదీకాక, ఎవరికైనా కారును కొనడంకంటే, దాన్ని నిర్వహించడం భారం. పెట్రోలు ధర ప్రతి బడ్జెట్లోనూ పెరుగుతూనే వస్తున్నది! పెట్రోలును ఈ విధంగా పెంచుకుంటూ పోవడంకంటే, కార్లనే నిషేధిస్తే పోలేదా! ప్రభుత్వ పక్షపాత వైఖరి చూడండి- సామాన్యుడికి చెందిన సిగరెట్‌మీద పన్ను పెంచుతుంది, సంపన్నుడికి స్వర్గసుఖాలనిచ్చే వత్తుపానీయాల జోలికిపోదు; నేరుగా ధనికుడు గురియయ్యే కారుధర పెంచదు, అందరికీ అంతో ఇంతో వుపయోగకరమైన పెట్రోలుమీద పన్ను పెంచుతుంది!

పెట్రోలుమీద సరేకాక, మోటారు విడిభాగాలమీదకూడా సుంకం ఎక్కువ చేయబడింది. అంతేకాదు రబ్బరు పరికరాల మీదకూడా. టైర్ల ఖరీదు ఎక్కువ. మోటారు నిర్వహణలో విడిభాగాల్లో టైర్లు భారమైనవి. పాతటైర్లను రీటూడ్ చేయించే వారి దండం ఎక్కువగావుండి ఇప్పుడు ఆఖరీదుకూడా ఎక్కువైపోతుంది. ఈ భారమంతా మోసేది మోటారు యజమానులుకాదు; చివరకు సామాన్యుడి నెత్తినే పడుతుంది!

స్టెయిన్‌లెస్ స్టీల్‌మీద నూటికి నూరుపాళ్ళ సుంకం పెంచబడింది. ఈరోజుల్లో స్టెయిన్‌లెస్ స్టీలు ధనికుడి విలాసం కాదు; సామాన్యుడి వుపయోగం. గృహ దరిద్రుని ఇంట్లోకూడా ఒక స్టీల్ గిన్నె వుంటుంది. ఇత్తడి, కంచు పాత్రలకంటే స్టీల్ పాత్రలనే ప్రజలెక్కువగా కొంటున్నారు; వాడుతున్నారు. అటువంటి దాని మీద సుంకం రెట్టింపు చేయడం, ప్రజల మీద భారం మోపడంకాక ఏమవుతుంది? స్టెయిన్‌లెస్ స్టీలుకు సంబంధించి ఎంతో కుంభకోణం జరుగుతున్నది. లైసెన్సులు తీసుకొని, వస్తువులు తయారు చేయకుండానే, షీట్లు అమ్మి కొందరు లక్షలకు లక్షలు ఆర్జిస్తున్నారు. అలాంటి అక్రమార్జనలను ప్రభుత్వం నిరోధించలేదు; ప్రజలనెత్తిన మాత్రం సంకోచం లేకుండా చేయి పెడుతుంది!

అంతులేకుండా పన్నులు విధింపబడుతున్న, ధరలు పెరుగుతున్న వస్తువుల్లో గుడ్డ లొకటి. బెనారస్ చీరలు, ఫారిన్ నైలాన్లు పేదవాళ్ళకు అందుబాటుకావు. కృత్రిమపట్టు, నూలుతో తయారయ్యే వస్త్రాలు రాన్రాను చౌకలభ్యాలు. పేద, మధ్యతరగతి ప్రజలకు అవే కట్టుబట్టలు. ఇక వాటి ఖరీదుకూడా పెరిగి పోతుంది.

ఈ విధంగా సుంకాలు పెంచబడుతున్న ప్రతి వస్తువు సామాన్యుడుకూడా వుపయోగించేదే. వాటికికూడా సామాన్యులను దూరం చేయడమంటే, దాన్ని ఏ రకం సోషలిజంగా పరిగణించాలన్నది అర్థం కాదు. ప్రభుత్వం బ్రతుకుతెరువు చూపలేదు; ఆదాయాలు పెంచలేదు; ధరలను అదుపులో పెట్టలేదు; దోపిడీలకు అడ్డుకట్టలేదు - పన్నులను పెంచి మాత్రం, ప్రజల ప్రాణాలు తీస్తుంది!

ఇక ప్రత్యక్షపన్నులు కొన్నివున్నాయి. అవి అంత తీవ్రమైనవిగా కనబడవు. ఆదాయపు పన్ను రేటు నిర్ణయానికి వ్యవసాయాదాయాన్నికూడా చేర్చే కొత్త విధింపు ఒకటి ప్రవేశపెట్టబడింది. వ్యవసాయాదాయంపేరుతో తెల్లధనంగా మారుతున్న నల్లధనాన్ని అరికట్టడానికి, పన్ను ఎగవేతను నిరోధించడానికి అది పెద్దదోహదం చేయబడిందైతే, దాని స్వల్పమైనదన్నగా దీన్ని పరిగణిస్తున్నారు. విద్యావంతులలోని నిరుద్యోగ నివారణకు నూరుకోట్లు కేటాయింపు, వెనుకబడిన ప్రాంతాలలో నెలకొల్పబడే పరిశ్రమలకు ప్రోత్సాహం వంటి ప్రశంసనీయమైన అంశాలుకొన్ని బడ్జెటులో లేకపోలేదు.

ఆత్యంతికంగా బడ్జెట్ ప్రభావం ప్రజల మీద ఏ విధంగా వుండబోయేది, దేశ ఆర్థికాభివృద్ధికి అది ఎంతవరకు దోహదం కల్గించేది అనుభవంలో చూడవలసి వుంది.

జనవాణి

'జమీన్‌రైతు'మీద దాడి

ప్రత్యేకరాష్ట్రం కావాలి, ప్రజాస్వామ్యం స్థాపించబడాలి అని మనం నినాదాలు చేస్తున్నాం. అంతేకాని పత్రికాస్వేచ్ఛను హరించివేయాలని కోరడంలేదే! అలా కోరనప్పుడు పత్రికలపై దాడులేమిటి? సంయుక్త కార్యాచరణ సమితి ప్రకటించిన 14 సూత్రాల్లోకూడా ఇది లేదే! 10 తేది 'జమీన్‌రైతు'పై దాడి చేయడాన్ని నేను నిరసిస్తున్నాను. 'జమీన్‌రైతు' మొదట సమైక్యతావాదాన్ని బలపరచినా, పిదప ప్రజాభిప్రాయానికి అనుకూలంగామారి, మూడునాలుగు వారాలనుండి ఉద్యమాన్ని బలపరుస్తూంది. సమైక్యతను బలపరచినప్పుడుకూడా ప్రజల వివిధాభిప్రాయాలను 'జమీన్‌రైతు' వెల్లడింపచేసింది. అటువంటప్పుడు పత్రిక ఆఫీసుమీద దాడిచేయడమేమిటి?

ఈ దాడిలో అదృశ్యశక్తులు తెరచాటు నాటకమాడి, అర్థంపర్థం ఎరుగని విద్యార్థులను ప్రేరేపించి, వారిచే యిట్టి విధ్వంసకాండ చేయించి, ఆ పాపాన్ని పిల్లలకు అంటగట్టడం మంచిదికాదు. యువకులు, విద్యార్థులు ఇలాంటి విషయాలు గమనించాలి. ఉద్యమంపేరట తమ వ్యక్తిగత ద్వేషాలతో ఎదుటివారిని హింసించి ఆనందపడడం వివేకవంతమైన చర్యకాదు.

9-2-73 పత్రికలో కొన్ని అభ్యంతరకరమైన విషయాలున్నట్లు ఆరోపించబడింది. నిజాలను వ్రాయడం కొందరి దృష్టిలో తప్పేకదా! [illegible]

కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ [illegible] రఘునాథరెడ్డి, జిల్లా పోలీసువారి ప్రవర్తనను ప్రజలదృష్టికి తీసుకురావడం పెద్ద తప్పుకదా?

సంపాదకీయంలో 'వేర్పాటు కోరటం బలపరుస్తూ మేమీమాట అనడంలేదు...' అంటూ వ్రాయడం కొంత కోపం కలిగించకపోతుందా?

దమయంతమ్మ రెడ్‌క్రాస్ కాన్వెంటు

జరుగుతున్న సత్యాన్ని ప్రకటించడం తప్పుకదా?

బెజవాడ గోపాలరెడ్డిగారి విషయంలో బుద్ధిప్రజలు చేసినదానిని గూర్చి వ్రాయడమూ తప్పుకదా?

- ఇలా ఎన్నో సత్యాలను మీరు వ్రాయడం మీ తప్పుకాదా? పదవీకాలము వెళ్ళదించే [illegible] నాయకులు, [illegible] సహించలేరు. వారికి స్వార్థం ముఖ్యం. ప్రజాస్వామ్యానికి పత్రికాస్వేచ్ఛ ఎంతముఖ్యమో విద్యార్థులు, యువజనులు గుర్తించి, 'జై ఆంధ్ర' ఉద్యమాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకపోగలరని ఆశిస్తున్నాను.

—పి. వెంకటరామానాయుడు
బిల్లుపాడు

▲

ఉద్యమంలో మహిళలు

ప్రత్యేకాంధ్రరాష్ట్రంకొరకు జరుగుతున్న పోరాటంలో విద్యార్థులు, ఎన్. జి. ఓ. లు, లాయరు, డాక్టర్లు, టీచర్లు, వ్యాపారస్థులు, రాజకీయ నాయకులు, కర్షకులు పాల్గొని, నిరంతరం కృషిచేస్తూ ఎన్నో త్యాగాలు చేస్తున్నారు. ప్రపంచ చరిత్రలో ఎన్నడూ కనీవిని ఎరుగని విధంగా ఉద్యమం సాగిపోతున్నది. ఈఉద్యమంలో పాల్గొన్నంతమంది మహిళలు మరే ఉద్యమంలోనూ చేరలేదు. వేలాదిగా స్త్రీలు రైల్వేలైన్లమీద పికెటింగులు జరపడం, సి. ఆర్. పి. లారీలను నిలిపివేయడం అందరూ ఎరిగినదే.

ఈ ఉద్యమంలో మరో ప్రత్యేకత ఎవరికివారు హృదయపూర్వకంగా ముందుకు రావడం. ఏ నాయకుణ్ణి ఎవరూ అనుసరించడంలేదు. ఎవరికివారే నాయకులు. ఎవరిబుద్ధికి తోచినవిధంగా వారు కార్యక్రమం వేసుకుంటున్నారు. నాయకులు ప్రజాభిప్రాయానికి తలవంచి, దిగివచ్చి ప్రజల్లో కలసిపోయారు. వారిచ్చిన కార్యక్రమాలు నచ్చితేనే అమలుపరుస్తున్నారు; ఇష్టంలేకపోతే ధిక్కరిస్తున్నారు. ప్రతిచోట ఏదోపేరుతో సంఘాలు ఏర్పడుతున్నాయి. మహిళలు కూడా ఎన్నో సంఘాలుగా ఏర్పడి వుత్సాహంగా పోరాటం సాగిస్తున్నారు.

నెల్లూరులో కూడా అనేక సంఘాలు పనిచేస్తున్నాయి. ఎంతోమంది స్త్రీలు రిలేనిరాహారదీక్షలు సాగిస్తున్నారు. నవాబుపేట నుండి మూలాపేటవరకు ప్రతి శిబిరంలోనూ స్త్రీలు పాల్గొంటున్నారు. కొన్ని వందలమంది స్త్రీలు ఊరేగింపు జరిపి ఉత్సాహకరమైన వుపన్యాసాలిచ్చారు

28-2-73 'జమీన్‌రైతు'లో తువ్వల సీతాదేవి, వి. రామసుబ్బారెడ్డి (ఈ పేర్లు 'జమీన్‌రైతు' స్వహస్తకల్పితాలే ఐనా గ్రహించవచ్చు) నెల్లూరులో మహిళలకు సరైన నాయకత్వం లేనందున మహిళలు ఉద్యమంలోనికి రాలేకపోతున్నారని, తెలియదల వారి చుట్టుప్రక్కలవున్న అదివారంతా వస్తారని వాపోయారు. ఇది కేవలం వుద్యమాన్ని నీరసపరచడానికి చేసే కుట్ర తప్ప మరొకటికాదు. ఉన్న నాయకత్వం చాలకపోతే ఆ తువ్వల సీతాదేవిగారు పత్రికా ప్రకటనలిచ్చేకన్నా, నాయకత్వం వహించవచ్చునే! ఎవరూ ఆమెను అడ్డగించరే?

శ్రీమతి రేబాల దమయంతి ఎంతో ధైర్యంగా వుంటూ, కార్యకర్తలకు ధైర్యం చెబుతూ ఉద్యమాన్ని నడిపిస్తున్నది. ఆమె నాయకత్వం క్రింద ఎన్నో క్లిష్టమైన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఇవి చూసికూడా పాపం 'జమీన్‌రైతు' ఆమెమీద ధ్వజమెత్తినట్లుంది. ఉద్యమంలో ముందుకు వచ్చి పనిచేసే మహిళలకు నిందలు రావడం సహజం. వాటిని లెక్కచేయక

—కొరవ 8 వ పేజీలో



కావలి ఆంధ్రసేన యువకుల సైకిల్ ర్యాలి

విద్యార్థులు, ఉద్యోగులు ఆలోచించాలి!

27 తేది పార్లమెంటులో ప్రధాన మంత్రి పాతమాటే పునరుద్ఘాటించినారు. ఆవేశాలు, ఉద్రేకాలమధ్య ఆలోచన సాగదు; ఫల ప్రదమైన చర్చలకు ప్రశాంత వాతా వరణం అవసరం- అన్నారామె. ఆంధ్ర సమస్యకు సంబంధించిన అన్నివిషయాలు సాకల్యంగా చర్చిస్తామని ఆమె హామీ యిచ్చారు.

అంతే చర్చలు కొనసాగడానికి, సమస్యాపరిష్కారానికి బాధ్యత, భారాలు మన మీదనే మోపిందన్నమాట ఆమె. ఆ బాధ్యతను పూర్తిగా నిర్వర్తిద్దామంటే, ఆమెను ప్రశ్నించే పరిస్థితి లేదన్నమాట. ప్రధాని ఎన్. జి. ఓ. లకు, విద్యార్థులకు సమ్మె విరమించమని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడంలో ప్రాధాన్యతున్నది. వారు సమ్మెవిరమిస్తే, రాష్ట్రంలో మామూలు పరిస్థితి నెలకొన్నట్టవుతుందని ఆమె భావి స్తున్నదన్నమాట. ఇప్పుడు ప్రతిఒక్కరం ఈ కోణాన్నుండే ఆలోచించవలసి వుంటుంది.

రాష్ట్రంలో పరిస్థితి ప్రశాంతించిందనేది నిర్వివాదమైన విషయం. ఎక్కడా అవాంఛనీయమైన సంఘటనలులేవు. దహన కాండలులేవు, విధ్వంసకృత్యాలులేవు, అల్లరులు లేవు, అఘాయిత్యాలులేవు. ఇప్పుడు జరుగుతున్నదల్లా శాంతియుతమైన పికెటింగులు మాత్రమే. ఆర్. టి. సి. బస్సులు నడుస్తున్నాయి, రైళ్ళు నడుస్తు

పరిశీలకుడు

న్నాయి, విమానాలూ నడుస్తున్నాయి. టెలిఫోను కనెక్షన్లను నిరోధించే ప్రయత్నం ఎక్కడాలేదు. పోస్టాఫీసులుకూడా, వారానికి మూడురోజులే అయినా, మామూలుగా పనిచేస్తున్నాయి. నెలరోజులనాటి టపాలుకూడా ఇప్పుడిపుడు, ఒక్కొకటిగా వస్తున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే, స్తంభించిపోయిన ప్రజాజీవితం వికసించను ప్రారంభమైనదన్నమాట. విద్యాలయాన్ని తెరువబడి, ఆఫీసులన్నీ తిరుగా పనిచేస్తే, ప్రజాజీవితం మామూలుకు వచ్చేస్తుంది; రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయి. ఇప్పుడు జాగరణం సిన పనిదే.

ఈపాటి సాధారణ పరిస్థితులైనా నెలకొన్నాయంటే, ప్రధాని విజ్ఞప్తిని పాటించి ఉద్యమ నాయకులు వ్యవహరించబట్టే సత్ఫలితాలు కలిగాయని చెప్పాలి. హింసను, దౌర్జన్యచర్యలను నాయకులందరూ నిరసిస్తున్నారు; ఉద్యమం శాంతియుతంగా సాగాలని ప్రబోధిస్తున్నారు. ఉద్యమ పరిణామాలు, ప్రజల బాధలు, మార్పు చెందుతున్న వాతావరణాలు గ్రహించే, నాయకులుకూడా మార్గాన్ని చెప్పాలి. నాయకుల ప్రసంగాల్లో అంతకుముందు కురుస్తుండిన నిప్పులవాన క్రమేణ తగ్గిపోవడానికి కారణం అదే. ఏమైతేనేమి, నాయకుల సలహాను ఉద్యమకారులు గౌరవించారు; ఉద్యమాన్ని శాంతియుత పద్ధతులలోకి తీసుకొచ్చారు. అంతవరకు వారు అభినందనీయులు.

ఎంతకాలం ఉద్యమం కొనసాగించినా, చివరకు సంప్రతింపులు, చర్చలతో నే సమస్య పరిష్కారం కావాలనే సత్యాన్ని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వంటి కాంగ్రెస్ నాయకులందరూ గుర్తించారు. రాష్ట్ర విభజనను తనకు తానుగా ప్రధాని ప్రకటన చేసినట్టుంటే, మరలను సంప్రతింపులకు పిలవాల్సిన అవసరమేముంది అని బి. వి. అనడంలో అర్థం అదే. సుబ్బారెడ్డిగారు ఢిల్లీకి పోవడానికి నిన్నమొన్నటివరకు సుముఖులుకారు. సూత్రప్రాయంగా విభజనకు అంగీకరిస్తేతప్ప, తాను ఢిల్లీకి పోబోనని ఆయన భీష్మించుకొని కూర్చున్నాడు. తనషరతును అంగీకరిస్తేతప్ప ఎవ్వరితోను మాట్లాడనని భీష్ముచుకున్నారు. పార్టీ నాయకులతో సంప్రతింపులునిరర్థకం అన్నారు. అటువంటి బి. వి. ఢిల్లీకి పోవడానికి సిద్ధపడినాడంటే, ప్రజాద్రోహం చేసేకలంపుతోకాదు; శీఘ్రంగా పరిష్కారం సాధించాలనే తాపత్రయంతోనే. ప్రధాని, కడివర అగ్రనాయకుల వైఖరిలో మార్పు మంత్రిత్రయానికి అగోచరమనిపించింది; సమంజసత్వం కన్పించింది - అందువల్లనే వారు అనవాదుగా నైనూడా ఢిల్లీకి పోవుటకు సాహసించారు; తమ నాయకుణ్ణిపట్టుదలనుసడలింపచేశారు మంత్రిత్రయ ఢిల్లీపోకను ఆక్షేపించిన ఆచార్య రంగాగారుకూడా ప్రయాణానికి సన్నద్ధమవుతున్నారు. వీళ్ళందరూ పదవులను త్యాగంచేసినవారు; పార్టీని తృణీకరించినవారు; ప్రధానిని సైతం లక్ష్యపెట్టనివారు; సమైక్యతావాదులుగా ఉద్యమంలో దిగి విశాలవ తప్ప మరొకటి సమ్మతకరం కావన్నవారు; ఉద్యమాన్ని దుందుడుకుగా నడిపినవారు. వారే. ఈనాడు రాష్ట్రంలో శాంతియుత పరిస్థితులు నెలకొనడం అవసరం అంటున్నారు; దాని కొరకు కృషిచేస్తున్నారు. సమస్యా పరిష్కార ప్రస్థితోనే చిత్తశుద్ధితోనే వారా వైఖరిని అవలంబించారు.

— కొరవ 8 వ పేజీలో

'జై ఆంధ్ర' రావాలి!

— వై. మురళీధర్

ప్రజోద్యమం - మహోద్యమం
కడిచి సార్థకపూరిత భావ్యోద్యమం
మహోన్నత మూడోనెల తెరువబోతుంది.
తెలదివాక్తున్నది కస్తీకిటం కాకపోవదు.
నేడే జరిగింది ఆంధ్రప్రజ పక్షంలో.
కళ్ళకు గంతలుగట్టి-
భరముసుచూపి అక్యమం ఎక్కమన్నందుకు,
పడినెత్తిన మొట్టుకు నొప్పితగలదన్నందుకు,
కళ్ళు తెరిచింది ఆంధ్ర
నిద్రావస్థనుండి మేల్కొంది ప్రజ.
ఎటుపోయిన నాయకుల ఉపన్యాసాలు
ఎటుగాంచిన ఆంధ్రుల ధైర్యసాహసాలు
ఎటు చెవి ఒగ్గిన 'జై ఆంధ్ర' నినాదాలు
ఏ పత్రిక చూచిన ప్రజావాహిని నిరాహారదీక్షలు.
అందుకే యిది ప్రజోద్యమం- మహోద్యమం
ప్రజ చెగ్గికిదరుణం దాటింది.
ప్రజాద్రోహరహిత సమయం మించింది.
మాతృభూమికై రొమ్మొడ్డే స్వతంత్రవీరులారా!
స్వాతంత్ర్యదీక్షా నవచైతన్య ప్రజలారా!
అది ప్రజోద్యమం కానినాడు-
అనేకులెందుకు అమరవీరులయ్యారు?
తివర్ణారాగాలే తీవాళ్ళ ఎందుకు 'జై ఆంధ్ర' నినాదంచేస్తుంది?
గుండెల్లో రగిల్చిన తుపాకిగుండ్లు దూసుకుపోతున్నపుడు
పొంగి వెలికొచ్చిన విప్లవరుధిరం
స్వాతంత్ర్య పిపాసతో ఆంధ్రమాతకు
నుదిటితిలకమై ఎందుకు నిలిచింది?
'జై ఆంధ్ర' పంధ్య శంఖారావంలో
చెలరేగిన ప్రజాశక్త్యాల పంగరంలో
మరణించి ప్రజుత్వపథంలో
ఎందరు, ప్రజ దారుణాఖండల శత్రువులయ్యారు?
అది ప్రజావిప్లవ వెల్లువ కానినాడు
సి. ఆర్. పి., సైనికదళాల నిలయమెందుకైంది ఆంధ్ర?
ఎందుకు రక్తసిక్త రణరంగమైంది?
మరేమిటీ దారుణ మారణహోమం!
'జై ఆంధ్ర' ఉద్యమవీరులారా!
కుక్షిన రగిలే జ్వాలలు
గుండెల్లో మండే మంటలు
పొంగి పొరలే వుడుకురక్తం
ప్రజావాహిని విప్లవచైతన్యం
కాంక్షించాలంటే 'జై ఆంధ్ర' రావాలి!

నిమిషాలలో మాయమయిన జలుబు!



అమృతాంజనం

జలుబు, తలనొప్పి, ఒళ్ళునొప్పులు —పీడిత బాధలు త్వరగా తగ్గించుకోండి. వారిగా ఒక్క రోజు మాత్రం అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 78 సంవత్సరాలుగా ఎందరో నమ్మి వాడుతున్న అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం ఛాతీపై పెట్టి రాస్తే, ముక్కు దిబ్బడ పోతుంది.



అమృతాంజనం 10 రకాల మూలికలతో తయారైనది.
నొప్పులను, జలుబులను త్వరగా, తప్పక తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్

◆ సంగీతభిక్షువులొస్తున్నారు-ఆదరించండి!
◆ కోవూరు దుమ్ముతో సొమ్ముచేయవచ్చు!

తూర్పురేఖలు వెలువడనలేదు, మగత నిద్ర ఇంకా వదలలేదు. ఎక్కడనుండో గాలిలో అలవోకగా ఒక త్యాగరాజ కీర్తన తేలివస్తుంది. ఖణింగుమని పలికే గాత్రం శక్తివంత తరంగం, పరిమిత వాద్య సమ్మేళనంతో అలలు అలలుగా తరలి వస్తుంది. తెల్లవారితే కరువోరన్ మోతలు, రకరకాల కూతలు, అరుపుల న్యూయిసెన్స్‌కు అలవాటుపడి, ఆ చెత్తతో నిండిపోయిన నెల్లూరీయుల చెవులకు ఇదొక మధురానుభూతి. దుర్గంధ భూయిష్టమైన నెల్లూరు నగరవీధులను సంగీత రసమయం చేస్తూ, త్యాగరాజగాన సుధను వెల్లువగా ప్రవహింపచేస్తూ, మేలుకొలుపు పాడే ఆ సంగీత వైతాళికులెవరో కాదు- మన 'త్యాగరాజ భక్తసామ్రాజ్య' లైన సంగీతారాధ్యుల సాంబమూర్తి, డాక్టర్ వై. వి. శాస్త్రి, తదితరులు.

ఈ వైతాళికగానం నెల్లూరికి కొత్తకాదు; కాని ఎప్పటికప్పుడు కొత్తగానే వుంటున్నది. ఏడేళ్ళుగా ప్రతిసంవత్సరం పుష్యమాసంలో ఈ కార్యక్రమం ప్రారంభమై మార్చి ఆఖరువరకూ సాగుతుంది. ఈ సంగీత భిక్షువులు జోలికట్టుకొని, తంబుర తాళాలు చేతపట్టుకొని పాడుకొంటూ, వీధివీధి తిరుగుతూ, తృణమో పణమో సేకరించి, త్యాగరాజ స్మరణోత్సవాలు జరపడానికి ప్రయత్నిస్తుంటే ఆశ్చర్యం కలగడమేకాదు, అభినందించాలనికూడా అనిపించింది. ఇన్ని సక్రమంగా జరిగిపోతే, ఎన్నో యితర లోకాల మరొక నవ ప్రపంచమైనా వచ్చిందనుకొనేవారు. తెల్లవారితే సాయంకాలమై, త్యాగరాజాలయం నెలకొల్పి, నిత్యారాధన జరిపిస్తున్నారు. వీళ్ళలో ఎక్కడదాగివుందా అంతశక్తి అనిపిస్తుంది ఏ సప్తహాసులోనో, ఏ షణ్ముఖుంపాలులోనో, ఏ అన్నామలై మంత్రంలోనో, ఏ రవీంద్రనాథ్ లోనో తప్ప సాధారణంగా జిల్లాకేంద్రాల్లో కచేరీలకు అంగీకరించే అవకాశంలేని సంగీత సమ్రాట్టులను నెల్లూరికి పిల్చుకొస్తున్నారు! ఈ సారి గతగాడవల్లోనూ సాంబమూర్తి బృందం తరగని ఉత్సాహంతో, మొక్కవోని దీక్షతో త్యాగరాజ స్మరణోత్సవాలు జరపడానికి ప్రయత్నిస్తుంటే ఆశ్చర్యం కలగడమేకాదు, అభినందించాలనికూడా అనిపించింది. ఇన్నీ సక్రమంగా జరిగిపోతే, ఎన్నో యితరలోకాల మరొక నవ ప్రపంచమైనా వచ్చిందనకపోతే, మార్చి 24 తేదినుండి యథాప్రకారం వారం రోజులపాటు త్యాగరాజ సంస్మరణోత్సవాలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నారు

ఈ సారికూడా పెద్దపెద్దవాళ్ళనే పట్టుకొచ్చే ప్రయత్నంలో వున్నారు సాంబమూర్తిగారు. ఇక్కడొకమాట- చెంబై, పట్టమ్మాళ్ లాంటి గొప్పవాళ్ళ కచేరీలు దమ్మిడీ ఖర్చుకాకుండా వినగలగడం మహాభాగ్యమే! ఐతే పిల్చినవాళ్ళనే పిలవడంవల్ల శ్రోతల్లో కొంత ఉత్సాహం తగ్గిపోయే ప్రమాదముంది. సాంబమూర్తిగారు ఇది గమనించారో లేదోకాని సంగీతంలో సర్కస్‌ఫీట్లు చేయడంలో ఆగండు

మాటకచేరి
'గోపి'

డం వరసగా రెండేళ్ల నిరూపించుకొన్న ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మను మళ్ళీ ఈసారి పిలిపిస్తున్నారట!

ఈసారి కచేరీలు చేయబోతున్న ప్రముఖులు-మణికృష్ణస్వామి, పాల్ఘాట్, ఎ. కె. సుబ్రహ్మణ్యం, టి. ఎన్. కృష్ణన్, రాధా వారి కూర్, కె. చంద్రశేఖర్.

శ్రీమతి ఎం. ఎస్ సుబ్బులక్ష్మి కచేరి కొన తీర్పుగా వ్యవహరించనున్నారు

—కొరవ 8 వ పేజీలో

నెల్లూరు చుట్టుపట్ల

విమర్శకుడు

పల్లెటూళ్లు ఏమి పాపంచేశాయి?

విద్యుచ్ఛక్తి కొరత అనేది అందరికీ తెలిసిందే. ఉన్నంతలోనైనా సక్రమంగా పంపకం జరపడం స్థానికాధికార్ల విధి. కాని ఈ విధినిర్వహణలో వారు పూర్తిగా విఫలమవుతున్నారనే చెప్పాలి.

టవునులో రోజూ ఉదయం ఆరునుండి పదివరకు ఒకే సైలులో సరఫరా వుండడంలేదు. అంటే రోజుకు ఇరవై గంటలపాటు నిరాఘాటంగా సరఫరా వుంటున్నదన్నమాట. సినిమాలో ఆటలు రద్దుకాలేదు; అంగళ్ళు, గుంగళ్ళు రాత్రి తొమ్మిది పదివరకు మామూలుగానే వుంటున్నాయి; ఇతరవాటికికూడ మామూలుగానే వుపయోగించుకుంటున్నారు. ఆంక్షలు, నిర్బంధాలు అమల్లో వున్నట్లు కనపడడంలేదు.

కాని పల్లెటూళ్ల పరిస్థితిమాత్రం విద్యుచ్ఛక్తి అధికార్ల దయా దాక్షిణ్యాలమీద ఆధారపడివుంది. నిర్ణీతకాలంలో సరఫరా యివ్వడం కాని, యివ్వకపోవడంకాని జరగడంలేదు. ఎప్పుడైనా వస్తుంది, ఎప్పుడైనాపోతుంది. పట్టింపు లేరగ టసేపైనా వుంటుందనే నమ్మకంలేదు; పోయింది రాదనుకోలేము. గంటసేపు సరఫరా యిస్తే, అరగంటలో పదిసార్లు విఘాతం కలుగుతున్నది. రోజుకో నాలుగుగంటలకూడ సరఫరా యివ్వడంలేదు. పగలుండదు, రాత్రి వుండదు. వీరకొమ్ముతుకు నష్టపు సేద్యము. ఒక్క ఎకరా సాగుచేసుకునే ఆశకూడా లేదు. ఎవరివల్ల ఈ విధంగా జరుగుతున్నదో, ఈ అధ్వాన్నపరిస్థితిని అధికార్లు గుర్తిస్తున్నారో లేదో తెలియదు. టవునులో ఇరవై గంటలు సరఫరా యిచ్చి పల్లెల్లో నాలుగుగంటలుకూడా యివ్వకపోవడానికి కారణమేమిటో అర్థంకావడం లేదు. పల్లెలు ఏమిపాపంచేశాయో బోధపడడంలేదు.

పల్లెలను, వ్యవసాయాన్ని ఈవిధంగా అనాదరించడం విచారకరం. ఉన్నంతలో వ్యవసాయానికి ఎక్కువ సరఫరా ఇవ్వడం ధర్మం. డి.ఇ., ఎస్.ఇ. గారలు సరఫరాలోని లోటుపాట్లను సవరిస్తారని ఆశిస్తాము.

ఎన్. జి. ఓ. లకు సహాయం

ఇంతవరకు 41 మంది ముఖ్యులు, ముఖ్యసంస్థలు ఎన్.జి.ఓ.ల యూనియను సహాయార్థమై మొత్తం రూ 1,85,000 లు డిపాజిట్ చేశారని; ఇందులో 35 వేలు కార్పొరేషన్ బ్యాంకిలోను, 1 లక్ష 50 వేలు సిబ్బంది సహకార సంఘాలలోను డిపాజిట్ చేయబడినవని; టవునులోని 1365 మంది ఎన్.జి.ఓ.లకు తలా రూ 100 ల వంతున రూ 1,36,500 లు; 970 మంది నాల్గవతరగతి ఉద్యోగులు డ్రైవర్లు వగైరాలకు తలా రూ 50 ల వంతున రూ 48,500 లు ఇవ్వబడినాయని ఎన్.జి.ఓ.ల సంఘ ఫైనాన్సుకమిటీ కన్వీనరు శ్రీ కె. శ్రీహరి తెలియజేస్తున్నారు.

డిపాజిట్ చేసిన పెద్దలకు, చేయించిన దాతలకు ధన్యవాదాలు చెప్తూ; మున్ముందు కూడా ఈవిధంగానే ఎన్.జి.ఓ.లకు యూనియను సౌకర్యాన్ని కల్గిస్తూ సిబ్బంది సహకారసంస్థల్లో డిపాజిట్లు చేయవలసిందిగా వదాన్యులైనవారికి విజ్ఞప్తిచేస్తున్నారు.

జి. సి. విడుదల

జనవరి 28 తేది అరెస్టుచేయబడి, ముషీరాబాద్ జైలులో నిర్బంధించబడిన శ్రీ జి.సి. కొండయ్యను విడుదల చేయవలసిందిగా హైకోర్టు వుత్తరువు చేసింది. వారింకా నెల్లూరు చేరలేదు.

ఆనం వెంకటరెడ్డి

శాసనసభ్యుడు శ్రీ ఆనం వెంకటరెడ్డి మూడురోజులక్రితం నెల్లూరు వచ్చారు.

జి.ఓ. ల షరతులు

1 తేది శ్రీ ఎం. ఎస్. వి. రమణయ్య అధ్యక్షతన జరిగిన నెల్లూరుజిల్లా గజిటెడ్ ఆఫీసర్ల సంఘ సమావేశంలో - కొన్ని షరతులతో సమ్మె విరమించుటకు నిర్ణయించవలసిందిగా రాష్ట్ర సంఘాన్ని కోరుతూ తీర్మానించబడింది.

సమ్మెచేసిన జి. ఓ. లపై ఎటువంటి చర్య తీసుకోబడదని; సమ్మె కాలం డ్యూటీగా వున్నట్లే భావించాలని; సస్పెన్షన్ అర్డర్లు వుపసంహరించుకోవాలి ; జడ్జీల హైకోర్టుతీర్పుదృష్ట్యా ముల్కీ రూల్సు అమలు జరపకూడదని- ఈ విషయాల్లో హామీ పొంది సమ్మె విరమించాలని దీని వుద్దేశ్యం.

ఎన్. జి. ఓ. ల నిర్ణయం

25 తేది జరిగిన జిల్లాసంఘ కార్యవర్గ సమావేశంలో ప్రత్యేకాంధ్ర వచ్చేవరకు సమ్మెకొనసాగించుటకు నిర్ణయించబడింది.

స్కూళ్ల ప్రారంభం

జిల్లా ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్ని తిరిగి 5 తేదీ తెరచి, పని చేయాలని కలెక్టరు శ్రీ ఓబయ్య ఉత్తరువుచేశారు. ఈటీచర్లందరూ సమ్మెలోవున్నారు.

మరణాలు

పాత కాంగ్రెస్‌వాది, సుకృతి ప్రమాటలతో, వ్యాసుమ సాలలో ప్రతిభకీర్తి ఆర్జిస్తుండిన శ్రీ నవలూరు సుబ్రహ్మణ్యం కాలధర్మం చెందారు. జీవితంలో సుఖమెరుగని వ్యక్తిగా కనుపించేవాడు శ్రీ సుబ్రహ్మణ్యం.

• • •

అర్జునిస్టుగా నెల్లూరుకు కీర్తితెచ్చిన స్వర్గీయ బైరవరపు హనుమంతరావుగారి సతీమణి శ్రీమతి జ్ఞానాంబ 15 తేది బొంబాయిలో దివంగతురాలైంది. ఆమె వయస్సు 60 ఏళ్ల వుంటుంది. జ్ఞానాంబ సహధర్మచారిణి అనిపించుకున్న సాధ్వీమణి.

• • •

దక్షిణాదిగా కాంగ్రెస్ నాయకులలో ఒకప్పుడు వెలుగులోవుండినవ్యక్తి, మాజీ పి. సి. సి సభ్యుడు శ్రీ రావినుబ్బారావు 24 తేది తన స్వగ్రామం రాపూరుతాలూకా తూమాయిలో మరణించారు వారివయస్సు 60 సంవత్సరాలు.

పై కుటుంబాలవారందరికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.

పికెటింగ్‌లో పెద్దలు

ఉపన్యాసాలు, ఊరేగింపులవంటివాటికి దూరంగా వుండిన పెద్దలు పికెటింగుకు కూడా పూనుకొన్నారు 26 తేది ఉద్యమ నాయకులు వేగోటి, కె. వి. ఆర్, గుండాల వరంధామరెడ్డి, కోవూరు సమితిరాజా వెంగ్రామరెడ్డి, వేమారెడ్డి వెంకురెడ్డి, ఓరేపల్లి వెంకటసుబ్బయ్య వగైరా 119 మంది కలెక్టరాఫీసు ముందు పికెటింగుచేసి అరెస్టయ్యారు. ఎన్. జి. ఓ. లు, నాల్గవతరగతి ఉద్యోగులు, ఆంధ్ర సేన, ఆంధ్ర యువజన పరిషత్తు, సంఘర్ష సమితుల ఆధ్వర్యాన గాంధీబొమ్మదగ్గరనుండి ఊరేగింపుగా వెళ్ళారు. జిల్లా లెక్చరర్సు, కలెక్టరు పి. ఏ., డి. ఆర్. ఓ., లిఫ్టింగ్ ఆఫీసరు తదితరులు ఉద్యమంలో పాల్గొనాలని నాయకులు కోర్కెలను కోరారు. 119 మందిని అరెస్టుచేసారు. అందరికీ నిర్ణీతవేళకు శిక్ష విధించబడింది.

పోస్టుగ్రాడ్యుయేట్ నిరుద్యోగులు

నెల్లూరులో నిరుద్యోగులుగా వున్న పోస్టుగ్రాడ్యుయేట్లు ఒక సంఘంగా ఏర్పడి తమ హక్కుల కోసం సమ్మెగా పోరాటానికి ప్రయత్నిస్తున్నారు. 4 తేది ఉదయం 9 గంటలకు వి. ఆర్. హైస్కూలులో సంఘ ప్రథమ సమావేశం జరుగుతుంది; నిరుద్యోగులైన పోస్టుగ్రాడ్యుయేట్లందరూ హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

రేడియో నిపుణులు

టౌనులోని రేడియో టెక్నీషియన్లందరూ ఒక సంఘం ఏర్పరచుకొన్నారు. 18 తేది కళ్యాణసదన్‌లో శ్రీ బి. వి. చలం అధ్యక్షతన జరిగిన రేడియో నిపుణుల సమావేశంలో ఎన్నికలు జరుపుకొన్నారు. చలం అధ్యక్షుడు, టి. ఎస్. నరసింహాచార్యులు, ఎం. ఎస్. గోపాలన్ ఉపాధ్యక్షుడు, టి. వెంకటేశ్వరరావు కార్యదర్శి, కె. జార్జి సహాయకార్యదర్శి, ఆర్. సాయిగోపాల్ సింగ్ కోశాధికారి, ఎస్. డి. హానీఫ్ ఉపకోశాధికారి.

నెల్లూరు బజారు

మొలగొలుకులు పాతవి పుట్టి		740-00
,, కొత్తవి	,,	600-00
మసూరి	,,	640-00
ఐ. ఆర్. 20	,,	560-00
పత్తి (హై)	,,	900-00
జొన్నలు	,,	840-00
రాగులు	,,	720-00

పెదపుత్తేడువాసి శ్రీ తుంగా వెంకటరమణారెడ్డిగారి

ధర్మపత్ని,

మా అవ్వగారు అయిన

శ్రీమతి బుజ్జమ్మగారు

17-2-73 తేది శనివారం కాలధర్మం చెందినది.

ఆమె ఉత్తరక్రియలు

6-3-73 తేది మంగళవారం శిలాప్రతిష్ఠ

7-3-73 తేది బుధవారం శిలోద్వాసన

అన్నదానము

కోవూరు తాలూకా పెదపుత్తేడు గ్రామములో

ఆమె స్వగృహమున జరుగును.



పెదపుత్తేడు —చెర్లో రాధాకృష్ణారెడ్డి.

ఉద్యమ వార్తలు

కావలి ఘర్షణ — అరెస్టులు

కావలిలో 24 తేదీ కొంత టెన్షన్ ఏర్పడింది. 20 తేదీ పికెటింగ్ చేసి అరెస్టయిన పి. ఎల్. పి. శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు తదితరులు 24 తేదీ విడుదలయ్యారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థినేత, సమైక్యతావాదుల పెద్ద వూరేగింపు ఏర్పాటు చేశారు. దారిపొడవునా 'జై ఆంధ్ర' తో పాటు 'సమైక్యతావాదులు; డౌన్ డౌన్' అని కూడా నినాదాలిచ్చారు. ఊరేగింపు బస్టాండు దగ్గరకు చేరేప్పటికి కొందరు సమైక్యతావాదులు వారితో ఘర్షణ పడ్డారట. పోలీసు రావడంతో గొడవ సర్దుబాటు అయింది.

ఆ సందర్భంలో బస్టాండు ఎదురుగా వున్న కోకోకోలా షాపులోకి కొందరు ప్రవేశించి, ప్రొప్రయిటరు రామకృష్ణారెడ్డిపై దౌర్జన్యం జరిపినట్లు పోలీసు కేసు పెట్టింది. కోట రామమూర్తి, కె. చంద్రమోహన్ రెడ్డి, పి. వెంకటేశ్వర రెడ్డి, ఖాదర్ బాషా, సతీక్ అహ్మద్ బాషా, వి. చలమయ్యనాయుడు, వి. సత్యనారాయణ, కె. రామయ్యగార్లు 27 తేదీ అరెస్టయ్యి, అదేరోజున బెయిల్ మీద విడుదలయ్యారు.

ఈ అరెస్టులవార్త తెలియగానే టౌన్ లోని అన్ని అంగళ్ళూ మూతలు పడ్డాయి; హర్తాళ్ జరిగింది. కన్యకాపరమేశ్వరి ఆలయావరణంలో శ్రీ కె. అయ్యపరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పోలీసు చర్యలను నిరసిస్తూ సుందరమూర్తి, కొండపనాయుడు, సుబ్రహ్మణ్యం, కోటరామమూర్తి, వెంకటేశ్వరరావు, రామేశ్వరరావు, ఇస్మాయిల్ (నెల్లూరు) వగైరాలు ప్రసంగించారు.

• • •

సమ్మె వల్ల కావలి గవర్నమెంటు ఆస్పత్రి మూతపడినందున లయన్స్ క్లబ్ వారు మునిసిపల్ ఆఫీసు ఆవరణంలో వున్న గ్రంథాలయ భవనంలో 26 తేదీ నుండి ప్రతి ఉదయం 8 నుంచి 10 గంటలవరకు ఉచిత వైద్యశాల నిర్వహింపబడుతున్నదని తెలియచేస్తున్నారు. ఎన్. జి. ఓ. లకు ప్రత్యేక వైద్యసదుపాయాలున్నాయట.

22 తేదీ 'విశాలాంధ్ర' లో కావలి సమైక్యతావాదుల జాబితాలో తనపేరు వుండటం చూచి విస్తుపోయానని, తాను ఏ రైతు జనసమాజ కార్యకర్తనని, ఆ ప్రకటనతో తనకెలాంటి సంబంధమూ లేదని శ్రీ రేగుల వెంకారెడ్డి ప్రకటిస్తున్నారు.

• • •

ఆంధ్రోద్యమం దీర్ఘకాలిక పోరాటంగా రూపొందుతుంది; ఎన్. జి. ఓ. లు యింకా యెక్కువకాలం సమ్మెకొనసాగిస్తే యెంతమంది నిలబడగలరనే సందేహాలు కలుగుతున్నాయి; మూడునెలలకుపైగా సమ్మెచేస్తూ ఎన్. జి. ఓ. లు యిబ్బందుల పాలవుతున్నారు కాబట్టి యికనైనా ఎన్. జి. ఓ. నాయకులు సమ్మెవిరమణకు గౌరవప్రదంగా చర్చలు జరిపించడం అవసరం; మార్చి 1 తేదీకైనా సమ్మె విరమిస్తే మంచిది—అని కావలికిచెందిన 20 మంది ఎన్. జి. ఓ. ల చేవ్రాళ్లతో ఒక విజ్ఞప్తి పంపారు.

బుచ్చి ఆదర్శం

సమ్మెచేస్తున్న ఉద్యోగులు మూగబాధలకు గురిఅవుతున్నా, గుంభనంగా గడుపుకొంటున్నవారు ఇతరుల సౌహార్ద్యం కోసం ఎదురుచూడవలసిన స్థితి ఏర్పడినా, ఎల్లాగో నెట్టుకరాగలుగుతున్నారు. బుచ్చిరూపేణా అయితేనేమి, విరాళాలద్వారా అయితేనేమి సేకరించిన నిధులను ఎన్. జి. ఓ. లు, నాల్గవ తరగతి ఉద్యోగులు వారి వారి తాహతులను బట్టి పంపకాలు చేసుకొంటున్నారు అయితే వారికన్నా కొంచెం అలస్యంగా సమ్మెలో చేరిన టీచర్లకు మాత్రం ఏ సహాయమూ అందడం లేదు.

బుచ్చిసమితి ఉద్యోగులు టీచర్లను వెలివేయకుండా, వారికీ తమతో సమానంగా అప్పులిప్పించి ఆదర్శప్రాయులనిపించుకొన్నారు. బుచ్చిసమితిలో పనిచేసే పంచమంది ఎన్. జి. ఓ. లకు, 50 మంది నాల్గవతరగతి ఉద్యోగులకు, 285 మంది ప్రాథమికోపాధ్యాయులకు, బుచ్చి, మినగల్లు హైస్కూలు టీచర్లు 45 మందికి తలా వంద రూపాయలు 8 శాతం వడ్డీమీద బుచ్చి రూరల్ బ్యాంకు ద్వారా అప్పులు అందచేయబడ్డాయి.

శ్రీ వల్లభరెడ్డి కృష్ణారెడ్డి, శ్రీ అల్లూరు రామరెడ్డి వడేసినేని; శ్రీ పొన్నలూరు కోదండరామరెడ్డి, శ్రీ మేనకూరు శ్రీనివాసులరెడ్డి, శ్రీ పులగం దశరథరామరెడ్డి, శ్రీ అరిపల్లి లాలరెడ్డి (కోవూరు) లాల జడేపినేని; శ్రీ వేనకూరు రాధాకృష్ణారెడ్డి, శ్రీ దేవరాజ కృష్ణమోహనరెడ్డి రెండు మూడువేలు; డాక్టర్ వి. అంజనేయులు 2 వేలు బుచ్చి రూరల్ బ్యాంకులో డిపాజిట్ చేసి ఋణసౌకర్యాలకు దోహదం కల్గించారు. డిపాజిట్లు సేకరణలో ప్రశంసనీయమైన కృషిచేసిన సమితి — లా శ్రీ బాలకృష్ణారెడ్డి, శ్రీ బెలవాడ దశరథరామరెడ్డి గార్లకు, సహాయమందించిన ఉదారులకు, రూరల్ బ్యాంకు పాలకవర్గానికి బుచ్చి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు.

• • •

బుచ్చి సంఘర్షణసమితి ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్ వద్ద పికెటింగ్ చేసి వారం రోజులు శిక్ష అనుభవించి విడుదలైన ఉద్యమకారులను, రిలేనిరాహారదీక్షాశిబిరం వద్ద శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఘనంగా అభినందించారు.

చీకటినుండి వెలుగులోకి — వెలుగునుండి చీకటిలోకి!

వెంకటగిరి 'ఆంధ్రసేన' గత 18 తేదీ దొంగతనంగా రవాణా అవుతుండిన 85 యూరియా బస్తాలను పట్టుకొన్న వార్త పాఠకులకుతెలుసు. పిల్లకాయలు ధైర్యంగా సాహసంగా చేసిన ఈ మంచిపని టౌన్లో కొందరు వ్యాపారస్తుల్లో అలజడిని, అసంతృప్తిని రేకెత్తించిందట. ఆ అలజడి ఎంత దూరం పోయిందంటే, వ్యాపారులు ఉద్యమానికి దూరమైపోయి ఉద్యమం బలహీనపడిపోతుందేమోనన్న అనుమానం పెనుభూతంగా స్థానిక నాయకులను పట్టి పీడించను మొదలుపెట్టిందట. దానితో వాళ్ళేదో మధ్యస్తంచేసి, 'ఆంధ్రసేన'ను వొప్పించి, ఆ 85 బస్తాలను సొంతదారు జల్లు కృష్ణయ్యశెట్టికి 23 తేదీ అప్పగించారట. చీకటినుండి వెలుగులోకి లాక్కొనిరాబడ్డ 85 బస్తాల యూరియా నాలుగురోజుల తర్వాత మళ్ళీ చీకటిలోకి నిష్క్రమించింది.

చీకటిబజారును ప్రోత్సహించడమే ఉద్యమం కొనసాగదని వెంకటగిరి నాయకులు అభిప్రాయపడడం విచిత్రంగావుంది.

పొదలకూరు పంపకాలు

పొదలకూరు పంచాయితీ అసోసియేషన్ వారు గెజిటెడ్ ఆఫీసర్ల సహకారంతో సమితిప్రాంతంలో 16078-30 రూపాయలు వసూలుచేసి 130 మంది పొదలకూరు ఉద్యోగులకు తలా రు 110 లెక్కన ఉచితంగా పంచిపెట్టారట. 21 తేదీ జి. వ. హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ ఎ. రాధాకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో జటీల రాపూరులో అరెస్టు కాబడ్డ ఎన్. జి. ఓ. లు కె. పెంచలయ్య, వి. సాంబయ్య, ఎస్. ఎ. సుక్కూరుగార్లను ఎం. ఎల్. సి. శ్రీ దేశా రావ గోపాలరెడ్డి సన్మానించి తలా వందరూపాయలు బహూకరించారు. సమితి కార్యాలయం మీద జెండా ఎగురవేసి అరెస్టయిన వై. వీరారెడ్డికూడా సన్మానిందారు. పొదలకూరు ఉచిత వైద్యశాలకు రు 116 విరాళమిచ్చారు. మిగిలిన రు 862-30 లు సంఘనిధికింద జమచేశారట.

— —



సుధీర్ రెడ్డి - ప్రసూన

అబ్బాయి తండ్రి డాక్టర్ సి. ఆర్. రెడ్డి (గూడూరు) కూడా చిత్రంలో వున్నారు.

(పెండ్లిండ్ల వార్తలు - 6 పేజీలో)

తమని ఆంధ్రకాంగ్రెస్ నాయకులుగా గుర్తించారు. ఈ పరస్పర గుర్తింపుల సమష్టి ఫలితమే శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారుకూడా సంప్రదింపులకు ఈరోజు (శుక్రవారం) ఢిల్లీకి ప్రయాణమైపోవడం. ఆంధ్ర సమస్యకు సంబంధించి ఇది శుభ పరిణామమనే చెప్పాలి.

ఈ రాష్ట్రంలోని వుద్యమరంగంలో కొట్టవచ్చినట్లు కనపడుతున్న ఒక కొత్త పరిణామం—కాంగ్రెస్ కాంగ్రెసేతరవర్గాలు దాదాపు దూరంకావడం, ఇది అనూహిత పరిణామమేమీకాదు. ఆశ్చర్యం అంతకుముందే గాదు. రాజకీయవేత్తానుభవమున్నవారు వూహించగలిగిన పరిణామం ఇది. కాంగ్రెస్—కాంగ్రెసేతర నాయకులతోకూడిన సంయుక్త కార్యాచరణసమితి కన్వీనరు పదవికి శ్రీ తెన్నేటి రాజీనామాచేశారు. శ్రీ లచ్చన్న బహిరంగంగానే కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తున్నాడు. వీరి సంవాదం పత్రికలవరకు వచ్చింది. గుంటూరులో జరిగిన తెన్నేటి-లచ్చన్నల కార్యాచరణ సమితి, కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి పోవడాన్ని నిరసించింది. బి. వి. ఢిల్లీనుంచి వచ్చినతర్వాతకూడా మామూలు ధోరణిలోనే వుంటేకనుక ఇరువర్గాలమధ్య చీలిక శాశ్వతమైనదిగానే భావించవచ్చు.

ఇది ఏనాడైనా తప్పనిసరిస్థితి. ఎందువల్లనంటే, వీరిఆశయము, లక్ష్యము ఒకటి కావచ్చుగాని, స్వీయప్రయోజనాలు భిన్నంగదా! రాష్ట్రం విభజింపబడితే తమ ప్రభుత్వమే ఏర్పడాలనేది కాంగ్రెస్ వాదుల అభిమతం. ఉద్యమంవల్ల వచ్చినఅనుకూలతను తమఅధికారానికి వుపయోగించుకోవాలనేది ప్రతిపక్షీయుల అభిప్రాయం. ఎక్కడైనా, ఎందుకోసమైనా పొత్తుకుదురుతుందిగాని, అధికారం విషయంలో మొగమోటాలుండవు. అందువల్లే వేర్పాటునాయకులు రెండుపాయలుగా చీలిపోక తప్పదేమోననిపిస్తుంది. ఉద్యమం కొనసాగవలసివస్తే, అదీ రెండుశాఖలుగానే జరగవలసి వుంటుంది.

ఇప్పుడు వుద్యమమంటే విద్యార్థులు, ఎన్. జి. ఓ. లనే చెప్పాలి. విద్యార్థులు పోరాటమంటే సై అంటారుగాని, స్కూళ్ళకు పొమ్మంటే కాంగ్రెస్ నాయకులను ధిక్కరించబోరారు. బి. వి. సుబ్బారెడ్డి ఢిల్లీ పోవడాన్ని ఎన్. జి. ఓ. నాయకుడు శ్రీ రామకృష్ణరావు సమర్థించారు. దీన్నిబట్టి వారివైఖరి అర్థమవుతుంది. దీర్ఘకాలిక వుద్యమానికి కాంగ్రెస్వాదులు ఏ కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటారో, ప్రతిపక్షీయులు ఏ మార్గాన్ని అనుసరిస్తారో చూడాలి!

—

గవర్నర్ మానెక్ షా

(మొదటి పేజీ తరువాత)

వరి ఫీల్డ్ మార్షల్ మానెక్ షా నియమించబడవచ్చుననే వూహాగానాలు బాధ్యతగలవర్గాలలో కనపడుతున్నవి. రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టినట్లైతే గవర్నరుగా మానెక్ షా నియమింపబడవచ్చుననే వదంతులు వ్యాపించాయి. ఆ వదంతులు నిరాధారమైనవికావని అభిప్రాయపడవలసి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ నేడున్న పరిస్థితుల్లో సమర్థుడైన గవర్నరు అవసరమని కేంద్రం భావిస్తున్నందువల్లనే మానెక్ షా నియామకం జరుగుతుందేమోనని పరిశీలకుల భావం.

మానెక్ షా నియామకం యథార్థమైతే, రాష్ట్రపతిపాలనను చేపడుతున్న మొట్టమొదటి సర్వసైన్యాధ్యక్షుడు మానెక్ షాయే అవుతాడు.

— —

ఆంధ్రపై ఒరిస్సా ప్రభావం

(మొదటి పేజీ తరువాత)

అసెంబ్లీలో కాంగ్రెస్ బలం 54 కు దిగజారిపోయింది; ప్రగతిపార్టీకి 72 మంది సభ్యులున్నట్లు, వారందరూ తనవెంట వున్నట్లు పట్నాయక్ ప్రకటిస్తున్నాడు. శతపతి గవర్నర్తో శాసనసభను రద్దుచేసి మరలా ఎన్నికలకుపోతారో, లేక పట్నాయక్ కు ఒక ఛాన్సు యిస్తారో చూడాలి. ఇక అది రాజ్యాంగ సంబంధమైన పోట్లాట; రాజకీయమైన కీచులాట. ప్రేక్షక రాజకీయవాదులకు సరదాగానే వుండబోతుంది!

నందిని శతపతి ప్రధాని ఇందిరాగాంధీకి ఇష్టసఖి. ఆమె పదభ్రష్టత్వం కావడమంటే, ఆ రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఇందిరాగాంధీ అభిమతానికి గురికావడమే అవుతుంది. ఇది స్వయంకృతాపరాధమే; తన గోతిలో తాను పడడమే అవుతుంది. నాయకత్వ నిర్ణయంలో ఇందిరాగాంధీ ఏకపక్షంగా వ్యవహరించినందువల్ల పేచీలేకుండా అవడంలేదు; గతంలోకూడా కాంగ్రెస్ హైకమాండు నాయకులను పార్టీమీదరుద్దిన సన్నివేశాలు లేకపోలేదు. కాని పాతకాంగ్రెస్ ప్రత్యర్థులను పడగొట్టడానికి పాతకాంగ్రెస్ నాయకులను పైకిరాకుండా మట్టుపెట్టడానికి అవకాశవాదులను ఆమె స్వేచ్ఛగా ప్రోత్సహించింది. సోషలిజము, బలహీనవర్గాల నినాదాలను వుపయోగించుకుంది కాని ఇప్పుడు ఆ అవకాశవాదులే, ఆ కపటపు సోషలిస్టులే ఆమె పాశాన్ని ఆమెకు అప్పగిస్తున్నారు.

ఒరిస్సాలో ఇప్పుడు అదే జరిగింది. పట్నాయక్ గారి ఉత్కళ్ కాంగ్రెస్, కొందరు స్వతంత్రపార్టీయులు, కొందరు జార్ఖండులకు కొత్తకాంగ్రెస్ మతంయిచ్చి, బిశ్వనాథదాస్నునిలిపి, శతపతిని ప్రతిష్ఠించింది. ఇప్పుడు వాళ్ళే శతపతిని త్రోసివేశారు. శతపతి పతనం ఇందిరాగాంధీకి మంచి పాఠమని సంతోషపడవచ్చుకాని; పట్నాయక్ బృందాన్ని సమర్థించలేము. అతను వట్టి అవకాశవాది; స్వార్థ రాజకీయవాది అంటాను, అతనిపాలన పేద మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనకరంగా వుంటే వీలులేదు.

ఒరిస్సారాజకీయ పరిణామాల ప్రభావం ఆంధ్ర మీద కొంతకు కొంతయినా వుండితీరాలి. ఒరిస్సాలో వ్యతిరేకమైనంతనే, ఆంధ్రలో దాసోహమంటుందనుకోవడం అవివేకమే అయినా, ప్రధాని చూస్తున్న ఈ పరిస్థితులను పరిగణనకు తీసుకోతప్పదు. రాష్ట్రవిభజనకు సమ్మతిస్తానని ప్రకటించకపోవచ్చుగాని, సంప్రదింపులకు పోయిన నాయకులతో సొంతంగా చర్చించడం, వారి అభిమానాన్ని చూరగొనటకు ప్రయత్నించడం జరిగితీరుతుంది. ఒరిస్సా పతనానికిముందే, ఈ సూచనలు కానవచ్చాయి. ఆంధ్రలో కాంగ్రెస్వాదులు జారిపోకుండా చూచుకోవడం అవసరమని ఆమె గుర్తించింది. అట్లనే తమపార్టీని బలహీనపరచి, ప్రతిపక్షాలకు స్థానమివ్వడం ఆత్మహత్యా సదృ

●●● నిర్యాణము ●●●

మా తండ్రిగారు

శ్రీ రావు సుబ్బారావుగారు

24-2-1973 తేదిన స్వర్గస్థులైనారు. పెద్దకర్మ 10-3-1973 తేదిన రాపూరు తాలూకా, తూమాయి గ్రామములో మా స్వగృహమునందు జరుగును. కావున తెలుపవలెనది.

నెల్లూరు 2-3-73

రావు వెంకటరామారావు,
రావు నరసింహారావు.

పెండ్లిండ్లు

ఉద్యమము, వ్యతిరేక పరిస్థితులు వివాహాలకేమీ అడ్డువచ్చినట్లు లేదు. ప్రజాజీవితం స్తంభించిపోయినా పెండ్లి శుభముహూర్తాలు మామూలుగానే జరిగిపోయాయి. ఉద్యమ నాయకులకు తోచినట్లు లేదుగాని, రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయనటకు అసంఖ్యాకంగా జరుగుతున్న కళ్యాణాలే నిదర్శనమని కేంద్రానికి చెప్పి వుండవచ్చు.

జనవరి, ఫిబ్రవరి మాసాల్లో జరిగిన పెళ్ళిళ్ళు పాదువుగానే జరిగివుండాల. పోస్టులేదు కాబట్టి పెళ్ళిపత్రికల ఖర్చు తగ్గింది; ప్రయాణ సౌకర్యాలు లేవు కాబట్టి ఆహూతుల సంఖ్య పరిమితమై ఆ ఖర్చు తగ్గింది; మొత్తం మీద అన్ని ఖర్చులూ తగ్గాయి— కళ్యాణాలు కాన్కలు తప్ప!

అస్తవ్యస్త పరిస్థితుల్లో పెండ్లిండ్ల పారాయణానికి బుద్ధిపోలేదు. అందువల్లే పాతకొత్తలు కలిపి అన్నీ ఒకేసారి నివేదిస్తున్నాము—

ప్యాలెస్ పరిణయాలు

సమైక్యత— వేర్పాటుల సందడిలో వెంకటగిరి ప్యాలెస్ రెండు పరిణయ మహోత్సవాలు జరిపింది. శాసనమండలి సభ్యుడు శ్రీ వి. వి. వి. ఆర్. కె. యాచేంద్రగారి జేష్ఠపుత్రుడు ఆయుష్మంతుడు వి. వి. వి. సత్యరామప్రసాద గోవింద కృష్ణ యాచేంద బహదూర్‌కు, ఏర్పేడు జమీందారు శ్రీ ఎన్. రాఘవేంద్ర రావుగారి పుత్రిక సౌభాగ్యవతి అనూరాధాదేవమ్మకు 7 తేది రాత్రి వెంకటగిరి రాజప్రాసాదంలో సంప్రదాయకంగా, అట్టహాసంగా పరిణయం జరిగింది. పెండ్లికుమారుని రథోత్సవం, కళాదర్శకుడు శ్రీ గోఖలే పర్యవేక్షణలో రమణీయంగా నిర్మించబడిన కళ్యాణ మండపము, విద్యుద్దీపకాంతుల్లో జైఆంధ్ర పతాకాల రెపరెపలు, అసంఖ్యాకులైన మాజీ రాజాలు, రాజకీయ— పారిశ్రామిక రాజాల హాజరు, ఘోషాలో పెండ్లికుమార్తె ఆసీనం గావడం, తిరునాళ్ళ వైభవం— ఇవీ ఆనాటి విశేషాలలో కొన్ని.

రాజాగారు మంత్రిగింకా అయివుంటే, బెంగుళూరులో శ్రీ చెన్నబసప్ప కుమార్తె వివాహంవద్ద జరిగినట్లు, అభ్యుదయవాదులైన యువకాంగ్రెసీయులు ఎవరైనా పికెటింగ్ జరిపివుండేవారేమో!

★ ★ ★

'ప్యాలెస్' కు ప్రజలతో సంబంధం చేకూర్చి, సామాన్యులతో సైతం కలిసిపోయేటట్లు చేయ్యంగా కలిసిపోయే రాజకుమార్ శ్రీ గోపాలకృష్ణ యాచేంద కుమారుడు, ఎం.ఏ. పట్టభద్రుడు; బి.ఏ.లో మద్రాసు యూనివర్సిటీలో మొదటగా వచ్చి స్వర్ణపతకం పొందిన ప్రతిభావంతుడు చిరంజీవి సాయిరాం యాచేంద్ర బహదూర్‌కు; సామర్లకోట శ్రీ బి. వి. చిన్నారావుగారి తనయ సౌభాగ్యవతి సాయిసిదేవమ్మ బి.ఎ.కు 22 తేది వెంకటగిరి ప్యాలెస్‌లోనే కళ్యాణ మహోత్సవం జరిగింది.

'దైవంసాక్ష్యం' అనేది వెంకటగిరి సంస్థానపు పాతవిశ్వాసం. ఇప్పుడు వారికి 'శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబావారు' సాక్ష్యం అనుకోవచ్చు. ఉద్యమకారణంగా శ్రీ సత్యసాయిబాబా వివాహాలకు రాలేకపోయారు.

బుచ్చి వివాహం

అభిప్రాయాలు మార్చుకోకుండా, వివాదాల్లో ప్రవేశించకుండా, మొక్కవోని గౌరవ ప్రతిష్ఠలతో విశ్రాంతి జీవితాన్ని గడుపుతున్న మండల రాజకీయ ప్రముఖుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి మనుమరాలు; అంకె— పాపిరెడ్డిగారి తమ్ముడు, కంట్రాక్టరు, సరసభాషణుడు శ్రీ ఓబులరెడ్డిగారి కుమార్తె అన్నపూర్ణ— సౌభాగ్యవతి ఉషకు; శ్రీ దొడ్లచిన్నబ్బాయి రెడ్డి కుమారుడు ఆయుష్మంతుడు రాజగోపాలరెడ్డికి 7 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం జరిగింది. ఆ ప్రత్యేక పరిస్థితుల్లో కూడా, ఆహూతుల రద్దీ మామూలుగానే వుండింది.

డాక్టరు సి. ఆర్. రెడ్డి కుమారుడు

సేవాభినివేశం, సౌమ్యశీలత్వం, నిరాడంబరత కలిగిన గూడూరు ప్రజాడాక్టరు శ్రీ సి. ఆర్. రెడ్డి కుమారుడు చిరంజీవి సుధీర్ రెడ్డికి; పొట్లపూడి, శ్రీ కోడూరు కృష్ణారెడ్డి కుమార్తె సౌభాగ్యవతి ప్రసూనకు 21 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో పాణిగ్రహణం జరిగింది. గూడూరు గూడూరు పెండ్లి కుమారునితో తరలి వచ్చిందా అనిపించింది.

పొట్లపూడి అతిథులకు అసలువాళ్లే లేకుండా ఆ పల్లెలు గ్రామమైపోయేట్టుంది!

తిరుపతి పెండ్లి

నెల్లూరీయుడు, సమర్థుడైన అధికారి, తిరుపతి దేవస్థానాల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎం. రామస్వామిరెడ్డిగారి పుత్రిక సౌభాగ్యవతి ప్రభావతికి; ఎల్లసిరి, స్వర్గీయ పి. వెంకటసుబ్బారెడ్డి కుమారుడు, దగ్గా (బీహార్) లోని హిందూస్థాన్ స్టీల్‌లో అసిస్టెంటు మెకానికల్ ఇంజనీరు శ్రీ పి. సుబ్రహ్మణ్యంరెడ్డి బి. ఇ. కి 22 తేది తిరుపతి దేవస్థానం సత్రంలో వివాహం జరిగింది.

డాక్టర్ల మ్యారేజ్

మునిసిపల్ రాజకీయాల పాతకాపు, మాజీ వైస్‌ఛేర్మెన్, జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ అధ్యక్షుడు, మిత్రుడు, నెల్లూరు పి.పి. శ్రీ షులిం వెంకటసుబ్బారెడ్డి కుమారుడు డాక్టర్ గోపాలరెడ్డికి; ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ మేనేజరు శ్రీ ఎ. వి. కె. రెడ్డి సోదరి డాక్టర్ లీలకు - 21 తేది విజయవాడ లబ్బీపేటలో శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణమంటపమున వివాహం జరిగింది. నెల్లూరు నుంచి స్పెషల్ బస్సులు పోయాయి.

కనుమర్లపూడి కళ్యాణం

గ్రామణి బంగారు వ్యాపారి శ్రీ కనుమర్లపూడి నారాయణశెట్టి కుమారుడు చిరంజీవి సుబ్బారావుకు; గూడూరు గంగిశెట్టి గోపాలకృష్ణయ్యశెట్టి కుమార్తె సౌభాగ్యవతి లీలా. కి 9 తేది శ్రీ పాండురంగ అన్నదాన సమాజంలో కళ్యాణమహోత్సవం జరిగింది.

నిడిగుంటపాళెం పెండ్లి

నిడిగుంటపాళెం వాసి శ్రీ రావూరు వెంకయ్యనాయుడు కుమార్తె, అమ్మం కంట్రాక్టరు శ్రీ రాజగోపాలనాయుడు చెల్లెలు సౌభాగ్యవతి అనసూయకు; వైరవరం శ్రీ దాసరి వసప్పనాయుడు పుత్రుడు ఆయుష్మంతుడు బాబురావుకు 11 తేది రాత్రి నిడిగుంటపాళెంలో వధువు ఇంట వివాహం జరిగింది.

సమైక్యతా వివాహం

మునిసిపల్ కౌన్సిలరు, చెన్నైస్ క్రీడాకారుడు, పెద్దిజా కాంగ్రెస్ టవున్ అధ్యక్షుడు, ఉత్సాహి, స్నేహపాత్రుడు శ్రీ పోలు బాబురావు తనయ, విద్యావతి సౌభాగ్యవతి జ్యోతి బి. ఎస్‌సి. కి; అమ్మం శ్రీ బడె సత్యనారాయణ కుమారుడు, తంబా ప్రాజెక్టు ఇంజనీరు శ్రీ రామచంద్రరావు ఎం. టెక్. కు— జనవరి 24 తేది అన్నదాన సమాజంలో పరిణయం జరిగింది.

ఇది సమైక్యతా వివాహం అంటే శ్రీ బాబురావు సమైక్యతావాది అని కాదు, నెల్లూరు - అమ్మంల సంబంధం కాబట్టి. వేర్పాటు వాదులైన మిత్రులుకూడా పెండ్లికి హాజరైనందుకు బాబురావు బ్రహ్మానందభరితుడయ్యాడు.

చివుకుల పెండ్లి

న్యాయవాది, అఫిషియల్ రిసీవరు, నటుడు, ఉన్నదొట్టు చెప్పేరి సామ్యుడు శ్రీ చివుకుల సత్యనారాయణమూర్తి కుమార్తె, విదుషీమణి సౌభాగ్యవతి అనూరాధ బి. ఎస్‌సి. కి; శ్రీ మొక్కలి సీతారామస్వామి కుమారుడు చిరంజీవి సీతారామస్వామి బి. ఎస్‌సి.(ఇంజనీరింగ్)కి 15 తేది అన్నదాన సమాజంలో పెండ్లి జరిగింది.

పాండిచ్చేరి సంబంధం

రత్నమోపూరు శ్రీ కొండా రామారెడ్డి తనయ సౌభాగ్యవతి వనజాక్షి; పాండిచ్చేరి పరిసరగ్రామం అరియంకుప్పం గ్రామవాసి శ్రీ ఆర్. ఎల్. పురుషోత్తమరెడ్డి కుమారుడు, ఇంజనీరింగ్ పట్టభద్రుడు శ్రీ సుబ్రహ్మణ్యం రెడ్డికి 8 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం జరిగింది.

గంగవపాళెం పెండ్లి

గంగవపాళెంవాసి, కోటనడిమి పాత రాజకీయవాది శ్రీ తిరుమూరు వెంకటరమణారెడ్డి తనయుడు, ఇంజనీరింగ్ పట్టభద్రుడు శ్రీ వరదారెడ్డి బి. ఇ. (మెకా)కి; వాకాడు, స్వర్గీయ మాంగుంట పిచ్చిరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి సుజాతకు 21 రాత్రి నెల్లూరులో శ్రీ కస్తూరిదేవి విద్యాలయమున పెండ్లి జరిగింది.

కావలి వివాహాలు

కావలి— శ్రీ పెండెం కృష్ణమూర్తి కుమారుడు ఆయుష్మంతుడు చంద్రమోహనాకు, పేరాల - స్వర్గీయ పి. నాగేశ్వరరావు కుమార్తె సౌభాగ్యవతి వీరరాఘవమ్మకు; శ్రీ పెండెం రవీంద్రనాథ్ కుమార్తె సౌభాగ్యవతి రాజేశ్వరికి, నెల్లూరు శ్రీ ఎం. సుబ్బయ్య కుమారుడు చిరంజీవి సుబ్రహ్మణ్యంకు 22 తేది కావలి బృందావనంలో వివాహాలు జరిగాయి.

'కాళహస్తి' కళ్యాణం

కోవూరు తాలూకా రేబాలవాసి, తిరుపతి ప్రకాశం మునిసిపల్ హైస్కూలు హెడ్మాస్టరు, ముఖ్యనూలి మిత్రుడు శ్రీ కె. వి. నరసింహమూర్తి సోదరుడు; శ్రీకాళహస్తి నగర్— హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న భూగర్భ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బరామునకు; తిరుపతి— శ్రీ పి. నాగేశం కుమార్తె వెంకటసుబ్బమ్మ ఎం ఏ. కు 22 తేది తిరుకానూరులో పరిణయం జరిగింది.

సర్వేపల్లి - విస్సా

నెల్లూరు పాత ప్లీడర్లు, మనసు కలిగినమనిషి శ్రీ సర్వేపల్లి వెంకటసుబ్బయ్య కుమారుడు డాక్టరు నాగేశ్వరరావు ఎం.బి. బి.ఎస్. కు; ఆఫీసరుగా హైదరాబాదులో పనిచేస్తున్న నెల్లూరీయుడు శ్రీ విస్సా సత్యనారాయణరావు కుమార్తె సౌభాగ్యవతి లలిత బి ఎ కు 22 తేది బృందావనము శ్రీ ఆర్. వి. గోవిందరావుగారింట వివాహం జరిగింది.

షెరీఫ్ కుమార్తె వివాహం

విజయవాడ సౌత్ మార్కెటింగ్ ఆఫీసరుగావున్న నెల్లూరు వాసి సౌమ్యవంతులైన పుత్రమధికారి డాక్టర్ మహమ్మద్ షరీఫ్‌అహమ్మద్ కుమార్తె నూర్‌జెస్మి మహజబీనాకు; నెల్లూరు అసిస్టెంట్ యూనిట్ ఆఫీసరు శ్రీ మసూద్‌అహమ్మద్ తమ్ముడు అక్బర్ ఖాదర్ బాషాకు గత 28 తేది 'అమీర్‌మాన్షన్స్'లో వివాహం జరిగింది.

ప్రెస్ పెండ్లి

సూళ్లూరుపేట శ్రీ పర్తి శివరామయ్య కుమారుడు, శివరాం ప్రెస్ నిర్వాహకుడు చిరంజీవి గురూజీ; ఒంగోలు శ్రీ కాకా వెంకటేశ్వర్లు సోదరి సౌభాగ్యవతి రాజ్యలక్ష్మికి 22 తేది ఒంగోలులో శ్రీ పెండ్యాల వారి సత్రంలో వివాహం జరిగింది.

అబ్బాయివాళ్ళు-25 తేదీ నెల్లూరులో మంచి విందు చేశారు.

తిరుచానూరు వివాహాలు

మైకా వ్యాపారార్థం నీలగిరి జిల్లా చీరం గోడుకు పోయి, అక్కడనే స్థిరపడిన నెల్లూరీయుడు శ్రీ కోడూరు చంద్రశేఖర రెడ్డి కుమార్తె సౌభాగ్యవతి ఉషారాణికి, మర్ధా— శ్రీ దువ్వూరు శివరామరెడ్డి కుమారుడు చిరంజీవి ప్రభాకరరెడ్డితో; చంద్రశేఖర రెడ్డి కుమారుడు చిరంజీవి చంద్రమోహనకు మాదరాజుగూడూరు శ్రీ ఆత్రేపరపు శ్రీనివాసులురెడ్డి కుమార్తె సౌభాగ్యవతి సుజనతోను, 19 తేది తిరుచానూరులో వివాహాలు జరిగాయి.

రివిన్యూశాఖ పెండ్లి

కలెక్టరాఫీసు ఉద్యోగి, మృదుస్వభావి శ్రీ వాసిలి పుల్లయ్య తనయ సౌభాగ్యవతి అమృతవల్లి బి. ఎస్‌సి. కి; రాజపేట శ్రీ కర్ణం వెంకటస్వామినాయుడు కుమారుడు, ఏర్ ఫోర్స్‌లో పనిచేస్తున్న శ్రీ మాధవరావు నాయుడుకు 16 తేది అన్నదాన సమాజంలో పరిణయం జరిగింది.

ఆఫీసుల్లో అపురూపమైపోయిన నెల్లూరు రివిన్యూశాఖ అంతా అక్కడ దర్శనమిచ్చింది!



టి. వి. రాజు హఠాన్మరణం

సంగీత దర్శకుడు శ్రీ టి. వి. రాజు 20 తేది సాయంకాలం గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. ఆయన మరణవార్త సినిమారంగంలో దిగ్భ్రాంతి కలుగజేసింది. 50 ఏళ్ల వయస్సులో శ్రీ రాజును మృత్యువు కబళించడం విషాదకరం.

రాజు ప్రతిభావంతుడైన సంగీతకారుడు. ఆయన దాదాపు వంద చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారు. వాటిలో చాలావరకూ సంగీతపరంగా విజయవంతమైనాయి. టైటిల్స్‌లో టి. వి. రాజు పేరు చూడగానే నాలుగు మంచి పాటలైనా విన వచ్చుననే భావం కలుగుతుంది. ఆయన సంగీతంలో లాలిత్యం, సౌలభ్యం వుండేవి. ఏ సన్నివేశానికైనా రసస్ఫూర్తి కల్గించే సంగీత మిచ్చుటలో రాజు మంచి నేర్పరి. ఆయన పాటలు ఎన్నాళ్ళైనా గుర్తు వస్తుంటాయి; ఎప్పుడు విన్నా ఆ పాటలను వెంటనే పట్టేస్తారు. ఒకసారి వింటేచాలు నోటికి వచ్చేసేంతగా వుంటుంది రాజుపాట. జయసింహ, జయమనదే, పాండురంగ మహాత్మ్యం చిత్రాల్లో రాజు కూర్చిన ప్రతి గీతమూ శ్రోతలను మధురరసవాహినిలో తలమునకలు చేసింది. నాటికీ నేటికీ ఆ పాటలపట్ల ఆదరణ తగ్గలేదు. చిన్నారి వినోదింపజేసే పాటలను కూర్చడంలో రాజు అందెవేసినచేయి. సంగీతానికి తోడు మంచి సాహిత్యం తోడైతే ఆ పాటలు చిరకాలం నిలిచిపోతాయి. రాజు సంగీత సారథ్యంలో అలాంటి పాటలెన్నో వచ్చాయి. అనిర్వచనీయమైన ఆనందాన్ని, చల్లని అనుభూతిని మనస్సుకు కలిగే హాయిని ఇస్తాయి రాజు పాటలు.

వ్యక్తిగతంగా రాజు నిష్కపటి, నిరాడంబరుడు. అంతటి వ్యక్తి అకాలమరణానికి గురికావడం తెలుగు చిత్రసీమకు పూడ్చలేని లోటు.

తమిళ మహానటుడు టి. కె. ఎస్. మరణం

ఈనెల 16 తేది స్వర్గస్థుడైన శ్రీ టి. కె. షణ్ముగం తమిళ నాటకరంగానికి మకుటం లేని మహారాజు. ఆయన మరణంతో తమిళ నాటకరంగంలో ఒక అపూ

—కారవ 7 వ పేజీలో

శ్రీ సాగరేశ్వరస్వామివారి దేవస్థానం

వూటుకూరు (కోవూరు తా॥)

23—2—73 తేదినుండి 6—3—73 తేదివరకు జరుగు

బ్రహ్మోత్సవ సందర్భమున

ఈ క్రిందివిధమున ప్రత్యేక కార్యక్రమములు ఏర్పాటుచేసియున్నాము. భక్తులెల్లరువిచ్చేయ ప్రార్థన.

3—3—73 శనివారం మహాశివరాత్రి 9 గంటలకు సువర్ణగంటా బిరుదాంకితులు శ్రీ జి. బాలకృష్ణదళం; పందిళ్ళపల్లివారిచే:

బుఱ్ఱకథ

4—3—73 ఆదివారం రాత్రి 9 గంటలకు అభినవకథారత్న శ్రీ దేగా వెంకటసుబ్బయ్య భాగవతారుచే

శ్రీకృష్ణ రాయబారం హరికథాగానము

5—3—73 సోమవారం రాత్రి 9 గంటలకు: "భామాకలాపం" కూచిపూడి నృత్యప్రదర్శనము

పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ అండ్ పార్టీవారిచే

— ఇట్లు —

బిరుదుఓలు కృష్ణారెడ్డి, ఇందుపూరు వెంకటరెడ్డి, కొండూరు చంద్రశేఖర రెడ్డి
పుచ్చలపల్లి పరంధామరెడ్డి, పచ్చిపాల నారాయణయ్య (ట్రస్టీలు).
జి. ప్రభాకర్ (కార్యనిర్వహణాధికారి).

ముంపు, కొరత ప్రాంతాల్లో పైర్లకు నీటి వినియోగం

జలసాంకేతిక పరిశోధనాకేంద్రం కృషి

న్యూఢిల్లీలో ఇటీవల నెలకొల్పబడిన జల సాంకేతిక పరిశోధనా కేంద్రము నీటి సరఫరా విషయములో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారమార్గములను కనుగొనుటలో ప్రముఖమైనపాత్ర వహించగలదని ఆశించవచ్చును.

ముఖ్యముగా వర్షాభావమునకు గురి అయ్యే ప్రాంతములలో నీటిని పొదుపుచేసి మంచి పంటలను పండించుటకు అనేక మార్గములు కనుగొనబడినవి. విత్తనములు మొలకెత్తి మొక్కలు లేతగావుండే సమయములో తక్కువగాను, పంట ఎదిగిన కొలదీ ఎక్కువగాను నీరు సరఫరా చేయాలి. గోధుమ, కాయధాన్యములు, నూనెగింజలు, ఇతర పంటలకు కూడా ఈ పద్ధతి వర్తిస్తుంది. మొక్కల వేళ్ళు

వృద్ధిని సాధించగలిగారు.

వర్షాభావముతో మెట్టపంటలను పండించే ప్రాంతములలో ఈ విధముగా లోతుగా దున్నే పద్ధతిని అవలంబించి, మంచి పంటలను పండించవచ్చును.

ఇదే విధముగా జబల్‌పూర్‌లోని నల్లరేగడి నేలలు అత్యధిక వర్షపాతమునకు లోనై నీటి ముంపునకు గురియగుటవలన ఖరీఫ్ పంట కాలములో ఏ పంటలను పండించుటకూ వీలులేక పోతూంది. అందుకే ఇటువంటి నేలలలో గట్లను నిర్మించి, వాటిపై పంటలను పండించే పద్ధతి ప్రవేశపెట్టబడింది. ఈ గట్లను వేయుటకు కావలసిన సాధనమును చౌకగా ఆయా గ్రామములలోనే తయారుచేసుకొనవచ్చును. ఈ పద్ధతిద్వారా ఖరీఫ్‌లో పంటలు పండుటమే

డాక్టర్ సి. దక్షిణామూర్తి

పెరిగే మండలములో వాటి వేళ్ళకు తగినంత నీటిని మాత్రమే సరఫరా చేయవలసి వుంటుంది. వీటికి కావలసిన నీటికంటె ఎక్కువనీటితో నేలను ముంచెత్తినప్పుడు వేసిన ఎరువు వ్యర్థమైపోతుంది.

నేలలో తగినంత తేమను పొదుపు చేయుటకు నల్లరేగడి నేలను, ఎర్ర నేలలను ఋతుపవన వర్షములకు ముందుగా లోతుగా దున్నివుంచాలి. దీనివలన వర్షపు నీరు కొట్టుకొనిపోకుండా నేలలో లోతుగా ఇంకుతుంది. ఇటువంటి నేలలలో లోతుగా వేళ్ళు దొచ్చుకొనిపోయే పంటలను, తక్కువ వ్యవధిలో కోతకువచ్చే పంటలను, పొట్టిరకములను, ఎక్కువగా ఎరువులను వేసి కొలదీ ఎక్కువ పండించే రకములను వేయాలి. దీనివలన నేలగుల్లబారి, క్రిందిపొరలలో కూడా గాలి వ్యాపించుటకు వీలౌతుంది.

ఈ పద్ధతిని మొట్టమొదటిసారిగా హైదరాబాదుకు చెందిన భూసార శాస్త్రజ్ఞులు ఆంధ్రప్రదేశ్‌లోని రుద్రూరులో వేలకొలది ఎకరముల భూమిలో ప్రవేశపెట్టి చెరకుపంటలో 33 శాతము అధిక

గారు, శీతాకాలములో నేలలో పొదుపు చేయబడిన తేమద్వారా అంతకంటె ఎక్కువ పంటలు పండుతున్నాయి. ఈ విధముగా రైతులు సోయాచిక్కుళ్ళు, జొన్న, మొక్కజొన్న పంటలను పండించుతున్నారు.

తీవ్రమైన వర్షాభావమునకు గురిఅయ్యే రాయలసీమ ప్రాంతములోను, తెలంగాణా ప్రాంతములోను కురిసిన కొద్ది వర్షపు నీటిని లోతైన చెరువులలో దొరువులలో నిలువచేసి, పంటకు తగిన సమయములో పొదుపుగా ఉపయోగించాలి. ఈ చెరువుల, దొరువుల అడుగు భాగమును, ప్రక్క భాగములను బెంటోనైట్ అను పదార్థమును పల్చగా పూయుటవలన నీరు ఇంకిపోకుండా వుంటుంది. ఇది చౌకగా లభిస్తుంది. ఒకవేళ బెంటోనైట్ లభించనప్పుడు నల్లరేగడిమట్టిని రెండు పొరలుగా పూయుటద్వారాకూడా నీరు ఇంకిపోకుండా చేయవచ్చును. ఉపరితలము నుండి నీరు ఆవిరికాకుండా సిటియల్ ఆల్కహాల్ ను చల్లుటవలన అది నీటి పైభాగమున పలుచని పొరగా ఏర్పడి రక్షణ కవచముగా పనిచేస్తుంది. ఈ నీరు

పంటకు ఏ విధమైన నష్టమును కలిగించదు.

నీటిముంపుకు గురియైన ప్రాంతములను, చౌడుభూములుగా మారిన నేలలను, పంటలు తెగుళ్ళకు లోనైన విస్తృత ప్రాంతములను 'రిమోట్ సెన్సింగ్' పద్ధతిద్వారా ముందుగా తెలుసుకొని, తగిన చర్యలను తీసుకొనుటకు, తెగుళ్ళ వ్యాప్తిచెందకుండా అరికట్టుటకు తగిన పద్ధతులు కనిపెట్టబడినవి. వీటిద్వారా కేరళలోని వేలకొలది ఎకరముల కొబ్బరితోటలు తెగుళ్ళకు లోనుకాకుండా రక్షించబడినాయి.

మొక్కల వేళ్ళ మండలములో బొట్లు బొట్లుగా నీటిని సరఫరాచేసి, మొక్కలకు కావలసిన పోషకపదార్థములనుకూడా ఈ నీటిద్వారా సరఫరాచేసే పద్ధతి జల సాంకేతిక పరిశోధనా కేంద్రములో రూపొందించబడినది. దీనికి ఉపయోగించే బొట్లుబొట్లుగా నీరుపడే సాధనములు అతి చౌకగా తయారు చేయబడినాయి. వీటిధర కూడా ఒక్కొక్కటిగాను రూ 2-50/- నుండి 20 పైసలకు మాత్రమే లభించునట్లు రూపొందించబడినాయి. ఈ పద్ధతిని మరింతగా వృద్ధిచేయుటకు కోయంబత్తూరులోను, న్యూఢిల్లీలోను తగిన పరిశోధనలు కొనసాగుతూన్నాయి.

మెట్ట వ్యవసాయమునకు సంబంధించిన సమస్యలపై పనిచేసే విభాగముకూడా ఈ కేంద్రములో ఒక భాగముగా పనిచేస్తూంది. పై కార్యకలాపములను సమన్వయపరచే కేంద్రముగా ఇది పనిచేస్తూంది. ఫోర్డ్‌ఫౌండేషన్‌వారి సహకారముతో ఈ కేంద్రము నెలకొల్పబడినది. ఈ కేంద్రములో పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు, పి హెచ్ డి విద్యార్థులకు, విస్తరణ కార్యకర్తలకు, వ్యవసాయ విశ్వవిద్యాలయముల, కళాశాలల అధ్యాపకులకు శిక్షణ ఇవ్వబడుతుంది.

మనదేశములోని వివిధ ప్రాంతములలో పండించే పంటలకు కావలసిన నీటి సరఫరా విషయములో ఈ కేంద్రము గణనీయమైన సేవచేయగలదని ఆశించవచ్చును. —[ఐ. సి. ఏ. ఆర్.]

చింతాకునుండి టార్టారిక్ ఆమ్లం

టార్టారిక్ ఆమ్లం (Tartaric Acid) దీనిని ముఖ్యంగా నూలుపరిశ్రమలోను, మందుల తయారీలోను వాడుతారు. పైరెండుపరిశ్రమలలో ఉపయోగించేందుకు మనము ఈఆమ్లాన్ని ఎక్కువగా ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకొంటున్నాము. ద్రాక్షసారా తయారుచేసేటప్పుడు ఈఆమ్లం వైపొఉత్పత్తి (ఉపఉత్పత్తి)గా వెలువడుతుంది. పాశ్చాత్యదేశాలలో ద్రాక్షసారాను ఎక్కువగా ఉత్పత్తిచేస్తారుకాబట్టి వారికి టార్టారిక్ఆమ్లం కూడా ఎక్కువగా లభిస్తున్నది. మనదేశంలో ద్రాక్షసారా ఉత్పత్తి తక్కువ; అందువల్ల టార్టారిక్ ఆమ్లపు ఉత్పత్తి తక్కువే. కాబట్టి మనం దీనిని దిగుమతి చేసుకోవలసివస్తున్నది.

మన దక్షిణభారతదేశంలో చింతచెట్లు విస్తారంగా కనబడ్తాయి. ఈ చింతచెట్ల నుండి మనవాళ్లు చింతపండునుమాత్రమే తయారుచేసి చాలాతక్కువ లాభాన్ని పొందుతున్నారు. జోర్హాట్‌లోని "ప్రాంతీయ పరిశోధనా ప్రయోగశాల" (Regional Reserch Laboratory) వారు ఈ చింతాకునుండి టార్టారిక్‌ఆమ్లాన్ని తయారుచేసేందుకు ఒక పద్ధతిని రూపొందించారు. ఈ పద్ధతిలో చింతాకు అనుకూల పరిస్థితులలో కరిగింది వచ్చిన ఆమ్లాన్ని కాల్షియం టార్ట్రేట్ (calcium tartrate) రూపంలో అవక్షేపిస్తారు. ఈ కాల్షియం టార్ట్రేట్ స్ఫటికాలను గంధకికామ్లము (Sulphuric acid) తో విడగొట్టి, బొగ్గుసహాయంతో రంగునుపోగొట్టి, మరల స్ఫటికీకరిస్తారు. ఈపద్ధతివలన చింతాకునుండి కనీసం 7 శాతము టార్టారిక్ ఆమ్లాన్ని తయారుచేయవచ్చు. సాధారణంగా చింతాకులలో 8 నుండి 13 శాతం వరకు ఆమ్లం వుంటుంది. ప్రస్తుతం, ఒక్కొక్కసారి 5 కిలోగ్రాముల చింతాకులతో ప్రయోగాలు నిర్వహిస్తున్నారు.

చింతాకులు కాకుండా, ఆమ్లపు తయారీకి కావలసిన ముడిసరకులు, రసాయన పదార్థాలు మనదేశంలోనే సులభంగా దొరుకుతున్నాయి. టార్టారిక్ ఆమ్లానికి ఉన్నగిరాకీవల్ల, మార్కెట్‌లో దీనికున్న అత్యధిక ధరవల్ల, ఈ తయారీపద్ధతి చాలామందిని ఆకర్షించవచ్చు. ఈ తయారీకి కావలసిన బాయిలర్లు, ఆమ్లాన్ని కరిగించే పాత్రలు, అవక్షేపణపాత్రలు, వడపోతపాత్రలు (Filters), స్ఫటికాలను విడగొట్టేపాత్రలు, ఆరబెట్టే పళ్లాలు, మొదలైనవన్నీ మన దేశంలోనే తయారుచేస్తున్నారు. ఈవిధంగా తయారుచేసిన ఆమ్లం పరిశ్రమల ప్రమాణాలకు అనుగుణ్యంగా ఉన్నట్లు రుజువైంది.

సంవత్సరానికి 100 టన్నుల టార్టారిక్ ఆమ్లాన్ని ఉత్పత్తిచేసేందుకు రు 13½ లక్షలు కావలసివుంటుంది. మార్కెట్‌ధర కిలోగ్రాముకు రు 17-20 పై. వుండగా, ఉత్పత్తి ఖర్చు కిలోగ్రాముకు రు. 11-65 పై. మాత్రమే.

[సైన్సురిపోర్టర్ సౌజన్యంతో —సి. వెంకటేశ్వర్లు, ఎం. వి. ఎస్. ప్రసాద్]

చిత్రజగత్ (6వపేజీ తరువాయి)

ర్యాధ్యాయం సమాప్తమైంది. 61 సంవత్సరాలు తమిళ నాటక, చలనచిత్రరంగాలకు టి. కె. ఎస్. చేసినసేవ అపూర్వం. ఆయన వయస్సు 61 సంవత్సరాలు. తన పదమూడ యేటనే ముగ్గురు సోదరులతో ఒక నాటక సమాజాన్ని నెలకొల్పి మూడుతరాలపాటు తమిళ నాటకరంగానికి ప్రతిష్ఠను చేకూర్చడంలో అనన్యమైన కృషిచేసిన మహనీయుడు టి. కె. ఎస్. తమిళదేశంలో జాతీయ భావాలను ఉద్దీపింప చేయడంలో ఆయన నాటకాలు గణనీయమైన పాత్రను నిర్వహించాయి. 'దేశభక్తి', 'కథరోనేత్రి' మొదలైన నాటకాలతో టి. కె. ఎస్. తమిళులలో దేశభక్తిని ఉద్రేకపరచాడు. సుబ్రహ్మణ్యభారతి గీతాలను జనసామాన్యంలోకి తీసుకొచ్చి, వాటికి విస్తృతప్రచారమిచ్చిన ఖ్యాతి టి. కె. ఎస్. ది. ఎందరో యువ నాటకకర్తలను ఆయన ప్రోత్సహించారు. బాలలకు ప్రత్యేకంగా నాటకాలు రాయించి ప్రదర్శించారు. 1950 లో ఆయన స్థాపించిన 'నాటక కళగం' తమిళనాటకరంగానికి గొప్పసేవచేసింది. నాటకాల మీద వినోదపుపన్ను తొలగించబడడం ఆయన కృషిఫలితమే. టి. కె. ఎస్. తమిళనాడు శాసనమండలి సభ్యుడుగా కొంతకాలం వున్నారు. తమిళ భాషఅన్నా, తమిళదేశమన్నా ఆయనకు వల్లమాలిన ప్రేమాభిమానాలు. తనజీవితాన్ని తమిళ నాటకరంగానికి అంకితంచేసి, దాని అభ్యున్నతికి, ప్రతిష్ఠకు అహరహము కృషిచేసిన మహానుభావుడు, మార్గదర్శకుడు టి. కె. ఎస్. ఆయన నటించిన చిత్రాలు కొద్దేఅయినా, వాటిలో ఆయన విశిష్టత గోచరించేది.

నార్మల్సీ వచ్చిందా?

ఆంధ్రదేశంలో నార్మల్సీ వచ్చిందో లేదోకాని సినిమారంగంలో మాత్రం ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నట్లున్నాయి. ఆంధ్రోద్యమం కారణంగా విడుదల కాకుండా నిల్చిపోయిన చిత్రాల్లో కొన్ని మార్చి మొదటి వారంలో రిలీజ్ కాబోతున్నాయి. వాటి జాతకాలెలా వుంటాయో చూసుకొని మిగతా చిత్రాలుకూడా వరసనే విడుదల కావొచ్చు.

ఎస్. భావనారాయణ నిర్వహణలో గౌరీశేషువారు నిర్మించిన 'బాలమిత్రుల కథ' ఈ పత్రిక మీ చేతికి అందే సమయానికి విడుదలై వుంటుంది. ఈ చిత్రం ప్రత్యేకత రచయిత, నటదర్శకుడు, కథానాయకుడుగా మహేశ్ తెచ్చుకొన్న అదృష్టం. 'బాలమిత్రుల కథ'కు సంభాషణలు రాశాడు.

పద్మనాభం చిత్రం 'అజన్మబ్రహ్మచారి' 2 తేదీ విడుదల. హాస్యరస భరిత చిత్రంగా 'అజన్మబ్రహ్మచారి' మీద చాలా ఎక్స్‌పెక్టేషన్స్ వున్నాయి.

సుందరలాల్ నహతా ఫిక్చర్స్‌లో తయారైన 'పెద్దకొడుకు' 8తేదీ వస్తూంది. దర్శకుడు కె. ఎస్. ప్రకాశరావు గనక మంచిస్థాయి వుండవచ్చుననే ఆశ కల్గిస్తూంది. శోభన్‌బాబు కొత్తరకం పాత్ర ధరించాడట. కాంచన, నాగభూషణం, ప్రభృతులు నటించిన ఈ చిత్రానికి ఆది నారాయణరావు సంగీతదర్శకుడు. ఆది నారాయణరావు సొంతచిత్రాలకు తప్ప యితరాలకు సంగీతం సమకూర్చడం చాలా అరుదు.

ప్రకాశం రెండోచిత్రం

జర్నలిస్టు శ్రీ వాసిరాజు ప్రకాశం నిర్మాతగా స్థిరపడిపోయాడు. మమతా ప్రొడక్షన్స్‌పేరున నిర్మించిన 'కాలం మారింది' అనుకొన్నంతగా బాగా పోకపోయినా దెబ్బతీయలేదు. మరోచిత్రం తీసేందుకు కావల్సిన ఉత్సాహాన్ని యిచ్చింది. స్వతహాగా ప్రకాశం ఉత్సాహి, ఆశావాది, మంచిభావాలు గల్గిన యువకుడు. ఉత్సాహమే పెట్టుబడిగా ప్రకాశం రెండో చిత్రానికి సన్నద్ధమవుతున్నారు. ప్రకాశం సరదిరుచులు గల నిర్మాత అని 'కాలంమారింది' నిరూపించింది. అది నిలవుకొంటాడని ఆశిద్దాం. ఈ రెండో చిత్రానికి దర్శకుడు విశ్వనాథ్, హీరో శోభన్‌బాబు, హీరోయిన్ శారద.

పంచాంగం

ఆంధ్ర తెలంగాణా విభజితం

73 మార్చి 20తేదీ మొదలు మే 4 తేదీలోగా, శని రవివారాల, గురుచంద్రవార, ఇరువురు మకరరాశిన కుజఉచ్చ గురు నీచ, దీప్తావస్థ వికలావస్థ సమ్మిళిత గురుమంగళ సంయోగ పరిణితే ఆంధ్ర తెలంగాణా ప్రత్యేక రాష్ట్రములు కాతగివునవి.

ప్రాగ్దిశ శుక్రమౌఢ్యం

73 ఫిబ్రవరి 26 తేదీ మొదలు మే 12 తేదీ వరకు శుక్రమౌఢ్యము.

చాతుర్గ్రహకూటం

మార్చి 3, 4, 5 తేదీలలో రవి,చంద్ర, బుధ శుక్ర, కూటం గమనార్హం.

మార్చి తిథులు

3 శని	చతుర్దశి	తె.	5-50 గం.వ.
	మహాశివరాత్రి		
4 ఆది	అమావాస్య	తె.	5-51 గం.వ.
5 సోమ	ఫాల్గుణ శుద్ధ పాడ్యమి	తె.	5- 5 ,,
6 మంగళ	విదియ	తె.	4- 7 ,,
7 బుధ	తదియ	రా.	2-55 ,,
8 గురు	చవితి	రా.	1- 2 ,,
9 శుక్ర	పంచమి	రా.	10-50 ,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి





వివాహమునకు—ముందు—వెనుక పోయిన యవ్వనమును తిరిగా పొందండి.

మీవ్యాధి విరకమైనను దిగులుపడవద్దు. పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలితం, శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరి గారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట, (మదీనా వాచ్‌కంపెనీ ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

ఆలోచించాలి!

(3వపేజికొరవ)

ఆటువంటి నిర్మాణాత్మక వైఖరినే అందరూ అనుసరించి, మన నాయకులకు బలం కల్గించడం, ఢిల్లీ చర్చలలో వారికి బలమును చేకూర్చడం అవసరం. రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితులు నెలకొనలేదనేసాకు ప్రధాని, కేంద్రనాయకులకు దొరకకుండా చేయడంకూడా అనవసరం. ఇప్పుడు ఆపని చేయువారు సినవారు విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులు.

ఉద్యమానికి మూలపురుషులు విద్యార్థులు. వారు ప్రారంభించకుంటే ఉద్యమమేలేదు. వారికి రాజకీయాలులేవు, పదవుల స్వార్థం లేదు, ద్వేషాసూయలులేవు, కల్లాకపటాలులేవు పరిశుద్ధమైన మనసు వారిది. అందుచే వారు ప్రారంభించిన ఉద్యమం ఇంత పెద్దదైంది; అందరిని ఆకర్షించింది; సత్ఫలితాలు చేసే దశకు చేరుకుంది విద్యార్థుల త్యాగం నిరుపమానమైనదని అందరూ గుర్తించారు, శ్లాఘించారు. ఇప్పుడువారు తమ వైఖరిని పునఃపరిశీలించుకోవలసిన సమయం ఆసన్నమైనదని మా అభిప్రాయం. మూడు నెలల సమ్మెతో తమ పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏ విధంగా వుండేది పిల్లకి తెలుసు. సామాన్య ఎఱ్ఱ.జి.ఓ.ల ఆలోచనా ధోరణి వారికి తెలియకపోవడం అందుచేతనే విద్యార్థులు స్కూళ్ళకు పోవడం మందిదంటున్న వి వి కూడా ఎఱ్ఱ.జి.ఓ.లను సమ్మె కొనసాగించమని సలహాయిస్తున్నాడు. కాని ఎఱ్ఱ జి.ఓ.ల సమస్య రాజకీయనాయకుల ఇష్టాయిష్టాల మీద, సలహాలమీద ఆధారపడలేదు కాదు వారు తమకుతామూగా తీర్మానించుకోవలసిన సమస్య. ఎఱ్ఱ.జి.ఓ.ల పక్షంగా ప్రభుత్వంతో సంప్రదించవలసినవారు రాజకీయవాదులు కాదు; ఎఱ్ఱ జి.ఓ నాయకులే ప్రభుత్వంతో చర్చలకుదిగాలి. అదే ఎన్నికైనా, ఎవరెన్నిచెప్పినా చిత్తమొచ్చినా ఉద్యోగుల శ్రేయాన్ని కాంక్షించేవారెకైనా ఈ సలహా చెల్లకతప్పదు.

ఎఱ్ఱ. జి. ఓ లు సమ్మెలో ప్రవేశించి మూడు మాసాలైంది. తమదీక్షను, ఐక్యతను పీరుప్రదర్శించుకోగలిగారు ఇప్పుడు తమ వైఖరిని పునఃపరిశీలించుకోవలసిన సమయం ఆసన్నమైనదని మా అభిప్రాయం. మూడు నెలల సమ్మెతో తమ పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏ విధంగా వుండేది పిల్లకి తెలుసు. సామాన్య ఎఱ్ఱ.జి.ఓ.ల ఆలోచనా ధోరణి వారికి తెలియకపోవడం అందుచేతనే విద్యార్థులు స్కూళ్ళకు పోవడం మందిదంటున్న వి వి కూడా ఎఱ్ఱ.జి.ఓ.లను సమ్మె కొనసాగించమని సలహాయిస్తున్నాడు. కాని ఎఱ్ఱ జి.ఓ.ల సమస్య రాజకీయనాయకుల ఇష్టాయిష్టాల మీద, సలహాలమీద ఆధారపడలేదు కాదు వారు తమకుతామూగా తీర్మానించుకోవలసిన సమస్య. ఎఱ్ఱ.జి.ఓ.ల పక్షంగా ప్రభుత్వంతో సంప్రదించవలసినవారు రాజకీయవాదులు కాదు; ఎఱ్ఱ జి.ఓ నాయకులే ప్రభుత్వంతో చర్చలకుదిగాలి. అదే ఎన్నికైనా, ఎవరెన్నిచెప్పినా చిత్తమొచ్చినా ఉద్యోగుల శ్రేయాన్ని కాంక్షించేవారెకైనా ఈ సలహా చెల్లకతప్పదు.

ఎఱ్ఱ. జి. ఓ లు సమ్మెలో ప్రవేశించి మూడు మాసాలైంది. తమదీక్షను, ఐక్యతను పీరుప్రదర్శించుకోగలిగారు ఇప్పుడు తమ వైఖరిని పునఃపరిశీలించుకోవలసిన సమయం ఆసన్నమైనదని మా అభిప్రాయం. మూడు నెలల సమ్మెతో తమ పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏ విధంగా వుండేది పిల్లకి తెలుసు. సామాన్య ఎఱ్ఱ.జి.ఓ.ల ఆలోచనా ధోరణి వారికి తెలియకపోవడం అందుచేతనే విద్యార్థులు స్కూళ్ళకు పోవడం మందిదంటున్న వి వి కూడా ఎఱ్ఱ.జి.ఓ.లను సమ్మె కొనసాగించమని సలహాయిస్తున్నాడు. కాని ఎఱ్ఱ జి.ఓ.ల సమస్య రాజకీయనాయకుల ఇష్టాయిష్టాల మీద, సలహాలమీద ఆధారపడలేదు కాదు వారు తమకుతామూగా తీర్మానించుకోవలసిన సమస్య. ఎఱ్ఱ.జి.ఓ.ల పక్షంగా ప్రభుత్వంతో సంప్రదించవలసినవారు రాజకీయవాదులు కాదు; ఎఱ్ఱ జి.ఓ నాయకులే ప్రభుత్వంతో చర్చలకుదిగాలి. అదే ఎన్నికైనా, ఎవరెన్నిచెప్పినా చిత్తమొచ్చినా ఉద్యోగుల శ్రేయాన్ని కాంక్షించేవారెకైనా ఈ సలహా చెల్లకతప్పదు.

ఎఱ్ఱ. జి. ఓ లు సమ్మెలో ప్రవేశించి మూడు మాసాలైంది. తమదీక్షను, ఐక్యతను పీరుప్రదర్శించుకోగలిగారు ఇప్పుడు తమ వైఖరిని పునఃపరిశీలించుకోవలసిన సమయం ఆసన్నమైనదని మా అభిప్రాయం. మూడు నెలల సమ్మెతో తమ పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏ విధంగా వుండేది పిల్లకి తెలుసు. సామాన్య ఎఱ్ఱ.జి.ఓ.ల ఆలోచనా ధోరణి వారికి తెలియ

జనవాణి

(3వ పేజికొరవ)

సోదరీమణులు మంచుకుపల్లి విద్యమంలో పాల్గొనవలసిందిగాను, ప్రత్యేక రాష్ట్రం సిద్ధించేవరకు ప్రతిదినమని వ్యక్తిక్ష పూనవలసి దిగాను కోరుతున్నాము.

నెల్లూరు —వి. జనార్దనరెడ్డి.
'ఆంధ్రకేసరి'

['జనవాణి' అంటే ఈ పాఠక మహాశయుడికి బొత్తుగా అర్థమైనట్టులేదు ఈ శీర్షికలో వ్యక్తులపట్ల పాఠకుల అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఏలాంటి సంబంధమూలేదు. అభిప్రాయాల అభిప్రాయాలకు ఈ శీర్షిక ఒక వేదిక. మా అభిప్రాయాలతో పొత్తుకుదరని, వరుసక వైరుధ్యంకల్గిన లేఖలనేకాదు; మక్కల్ని తీవ్రంగా విమర్శించే కాబులనుకూడా ఈ శీర్షిక ప్రకటించింది, ప్రకటిస్తుంది ఈ పాఠకుడి అభిప్రాయాలకిప్పుడు ఎట్లా అయితే అట్లాగే తమ్మల సీతాదేవి, వి రామసుబ్బారెడ్డి భావప్రకటనకు అవకాశమిచ్చాము; ఇస్తాము.

ఆ లేఖలు మా 'స్వతంత్ర అభిప్రాయాలు' దురభిప్రాయపడుతున్నాడీ పాఠకుడు అస్థితికి 'జమీందారైతు' ఎప్పుడూ బాధ్యులు కాదు; బాధ్యులుకారు. మా అభిప్రాయాలు ప్రకటించుకోవలసివస్తే అందుకు 'జనవాణి' శీర్షికలాంటి అవకాశం తీసుకోవలసిన అవసరంలేదు. ఇప్పుడు ఈ పాఠకుని కాబు కూడా మేము కల్పించిందెవరు ఇతరులు అపోహపడితే ఎట్లావుంటుంది?

ఆ రెండు కాబుల్లో ఎక్కడా పేరుపెట్టి విమర్శించడం జరగలేదు. దాన్ని వ్యక్తిగత విమర్శగా తీసుకొని ఎవరైనా అభ్యంతరపడవలసిన అవసరమేమిటో మాకు అర్థం కావడంలేదు. వ్యక్తిగతంగా ఎవరిమీదా ధ్వజమెత్తడం మా సాంప్రదాయంకాదు

-సం.]

* * *

నెల్లూరు మహిళలకు మంచినాయకత్వం లేకపోవడంవల్ల అంధోద్యమంలో పాల్గొనడానికి బెరుకుతున్నారని తమ్మల సీతాదేవిగారు వ్రాశారు. దానికి అమెకు అంధ్రోద్యమంలో పాల్గొనే ఉత్సాహమే వుంటే ఆమే నాయకత్వం వహించి, తోటి స్త్రీలను కలుపుకొని ఉద్యమం నడపవచ్చుగదా? ఇటీవల ట్రంకురోడ్డు శిబిరంలోను, మూలపేట పొట్టిశ్రీరాములు విగ్రహంవద్ద శిబిరంలోను ఎందరో సంపన్నస్త్రీలు నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు; నెల్లూరు స్త్రీజన అదరాభిమానాలను చూరగొన్నారు. వారిలా ఆ అనుమానాన్ని వ్యక్తపరచలేదే? సీతాదేవిగారికి మాత్ర ఈ అంకు ఎందుకు విరుచింది?

నెల్లూరు —దేగా రాధాకృష్ణ

▲

రైల్వేవ్యాగన్ల కర్మాగారం మరొక సూచన

ఫిబ్రవరి 2 తేది 'జమీందారైతు' వ్యవహారశీర్షికలో శ్రీ ఐ రామమూర్తి రైల్వేవ్యాగన్ల కర్మాగారం విషయంలో స్థాపించాలని చేసిన సూచన బాగుంది. ఈ కర్మాగారం వల్ల కనీసం మూడువేలమందికి ఉద్యోగావకాశాలు కలుగుతాయి. ఐతే అంతమంది స్థిరనివాసాలకు తగిన సౌకర్యాలు పట్టణంలో లేవు. వేసవికాలంలో నీటిసదుపాయము బాడుగగిట్ట దొరికినన్నలేవు. ఉన్న వాటిలో తగువైన సదుపాయాల్లేవు. డ్రైనేజీ సిస్టంలేదు. ఎటుగూ చొదుగూ లేని హైస్కూలుతప్ప కాలేజి చదువులకు అవకాశంలేదు. పిల్లలారోగ్యానికి మంచిది కాదు. పంచాయితీ ఆస్పత్రి లేదు. రోడ్లు, బజార్లు, కడుపు నింపెడ్డ బడ్డుకూడా వుండవు. అస్పత్రికి వెళ్ళాలంటే వీలును కూలమూ లేదు.

వ్యక్తుల ఇబ్బంది గడ్డునసమస్యలతో వున్న విద్రోహంటలో ఈ వసతులన్నిటి విద్రోహండానే కర్మాగారం ఏర్పాటుచేస్తే ఏ ప్రయోజనం వుండదు.

ఐతే ఈ సదవకాశాన్ని చారబిడుకక స్థానిక ఎం ఎల్. ఎల్, ఎం. పి. లు రైల్వే బోర్డు అధికారులతో సంప్రతించి వ్యాగన్ల కర్మాగారాన్ని వెల్లూరు కాంట్టేషను, వేలాయుధాపాళెం స్టేషన్ల మధ్యవున్న విశాలమైన మైదానంలో స్థాపించవలసిందిగా ప్రయత్నిస్తే, ఉద్యోగ సమస్య కొంతవరకు పరిష్కరించబడటమేగాక నెల్లూరు పారిశ్రామికంగా ముందడుగు వేసే అవకాశ మూడావుంది.

విద్రోహంట —పోలూరు దేవమణి

ఉద్యమానికేమిలాభం?

విద్యార్థులు అంధ్యోద్యమాన్ని విప్లవాత్మకంగా ముందుకు తీసుకపోతున్నారు. అయితే ఉద్యమం ప్రత్యేకాంధ్ర లక్ష్యంతో నడవాలేకాని చతికలపడి దారితప్పడంవల్ల ప్రయోజనం ముండదు. 'అమీందారైతు' మీద దాడిచేస్తే ప్రత్యేకాంధ్ర వస్తుందా? ఈ చర్యలను ఎవరు ప్రోత్సహిస్తున్నారో తెలియకుకాని మొత్తంమీద పిల్లల్ని ఉద్యమానికేమి లాభం లగడం గురించి చదు అవసరం.

నెల్లూరు —బి సుధాకరరెడ్డి, బి. ఇం.

జమీందారైతు చందా

సంవత్సరం చందా	రు. 16-00
6 మాసములకు	రు. 8-00
విడివ్రతి	రు. 0-30

శ్రీ రామకృష్ణ నాట్యమండలి

(రతివర్తి)

హెచ్చరిక

ఇందుమూలముగా అంధ్రదేశములోని యావత్తు ఔత్సవ సమాజములకు తెలుపడ మేమనగా 1970 సంవత్సరం జూన్ 26వ తేదినాడు గుంటూరులో జరిగిన అఖిలాంధ్ర మహాసభలో శ్రీరామకృష్ణనాట్యమండలి (రతివర్తి) వారిపేరట శ్రీ పొన్నాల రామసుబ్బారెడ్డి రచించిన ప్రథమ బహుమతిగా సువర్ణసింహతాటంకకంకణమును, నాటక వ్యాదర్శనమునకు ప్రథమ బహుమతిగా రూ 500 లు మరియు రజితషీల్డును శ్రీమతి వి. కోటీశ్వరీదేవిగారికి చందు మతిగా ద్వితీయ బహుమతి, సంగీత దర్శకత్వమునకు శ్రీ వి. యస్ కుమార్‌గారికి ప్రథమబహుమతులు లభించియున్నవి.

ఇట్లు కొన్నిసమాజము వారు వారి శ్రేయస్సు నాటక ప్రదర్శనము కు ప్రథమ బహుమతులు లభించి గెలుపొందినట్లుగా ప్రకటనలుచేయుచూ శ్రేయల మభ్యపెట్టుచున్నారు అట్టుచేసినచో పై శ్రీరామకృష్ణ నాట్యమండలివారు చేయు క్రిమినల్ మరియు సివిల్ చర్యలకు బాధ్యులగువారు.

పెత్రికారి.

శ్రీరామకృష్ణ నాట్యమండలి,
మూలపేట - నెల్లూరు-3.

కొట్టు బాడుగకు

దిన్నబజారులో అన్ని వ్యాపారములకు సౌలభ్యంలో, యిసివరకు పీర్సు సిగరెట్ కంపెనివుండిన కొట్టు బాడుగకుగలదు.

— వివరములకు —

డి. నరసింహారావు,
మాడరన్‌స్టోర్సు,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore (A.P.)